నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
26 మంగళవారం, మార్చి 2024 పేజీలు: 08

## బైక్ ప్రమాదంలో ఇద్దరు మృతి



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్: ఒంటిమిట్ట మండలం నడింపల్లి గ్రామానికి కి చెందిన లగమ. వెంకటసుబ్బారెడ్డి (గోపాల్ రెడ్డి), అల్విన్ రామచంద్రారెడ్డి సోమవారం నడింపల్లి గ్రామం మలుపు వద్ద జరిగిన బైకు ,కారు ప్రమాదంలో మృతి చెందారు. తెలిసిన వివరాల మేరకు రామచంద్రారెడ్డి కొడుకు వివాహం రెండు రోజుల్లో ఉండడంతో పెళ్లి పత్రికలు ఇచ్చేందుకు వెళ్లి ఇంటికి వస్తూ ఉండటంతో నడింపల్లి గ్రామ మలుపు దగ్గరికి వచ్చేసరికి దురదృష్టవశాత్తు వెనకనే వస్తున్న కారు బైకును ఢీకొట్టడంతో గోపాల్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలతో రక్తస్రావమై ఉన్న రామచంద్రారెడ్డిని మెరుగైన చికిత్స నిమిత్తం కడప రిమ్స్ కు తీసుకెళ్లే సమయంలో మార్గం మధ్యలో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే తమ కుటుంబీకులు గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని కన్నీరు మునీరుగా వినిపిస్తున్నారు. అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన కారణాలను తెలుసుకొని మృతదేహాలను పంచనామా నిమిత్తం కడప రిమ్స్కు తరలించడం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పార్లమెంటు బరిలో మాజీ సీఎం

**హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా వాసులు**

**హొరాహొరి ఖాయం అంటున్న శ్రేణులు**

**రాజంపేట ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి**



అన్నమయ్య జిల్లాబ్యూరో, మేజర్‌న్యూస్: రాజంపేట పార్లమెంటు బరిలో ఉమ్మడి అభ్యర్థిగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బిజెపి తరఫున పోటీ చేయ నున్నారు. ముఖ్య మంత్రిగా పనిచేసిన సమయం లో ఆయన పార్లమెంటు నియోజక వర్గం లో అనేక అభి వృద్ధి పనులు చేసి ఉండడం, పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలుకల్పించ డంతో ప్రస్తుత రాజంపేట పార్ల మెంటు పోరు రసవత్తరంగా మార నుంది. ఎమ్మెల్యేగా, ప్రభుత్వ చీఫ్ విప్ గా, స్పీకర్ గా పనిచేసిన అనుభవంతో పాటు ముఖ్య మంత్రిగా చేసి ఉండడం, సుదీర్ఘ కాలం గా ప్రస్తుత అన్నమయ్య జిల్లా లోని పీలేరు, పుంగనూరు, తంబళ్ల పల్లి, మదనపల్లి ప్రాంతంలో రాజకీయాలు చేసిన అనుభవం ఉండడంతో ఈసారి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి అభ్యర్థిగా టిడిపి, జనసేన, బిజెపి పార్టీల మద్దతుతో పాటు పాత పరిచయాలు కూడా

మిగతా 2 లో

## అతనెవరు?



- ఈ అభ్యర్థిని ఎక్కడా చూడలేదే?
- అసలు ఏ పార్టీ, ఎక్కడ ఉంటారు?
- నియోజకవర్గంలో ప్రజల ఆరా!
- జనసేన అభ్యర్థి ప్రకటనపై పలువురి అసంతృప్తి

2 లో






## ఏప్రిల్ 17 నుంచి 25వ తేదీ వరకు కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు

**ఏప్రిల్ 22న నిర్వహించే సీతారామ కళ్యాణానికి విస్తృత ఏర్పాటు చేయాలి**

**బ్రహ్మోత్సవాలకు, కళ్యాణానికి వచ్చే భక్తులకు అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించాలి**

**సాయంత్రం 6:30 నుంచి 8:30 వరకు కన్నుల పండుగగా సీతారామ కళ్యాణం: కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు**

ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్: రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు టీటీడీ ఆధ్వర్యం లో అర్చకులు పాంచరాత్ర ఆగమం ప్రకారం ఏప్రిల్ 17వ తేదీ నుంచి 25వ తేదీ వరకు వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో బ్రహ్మోత్సవాలు సజావుగా జరిగేందుకు అధికార కార్యాచరణ నిమిత్తం సోమవారం ఒంటిమిట్ట లోని శ్రీ కోదండరామస్వామి ఆలయ టీటీడీ పరిపాలన కార్యాలయ వసతి భవనంలో టీటీడీ, జిల్లాస్థాయి ఉన్నత అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కడప జిల్లా కలెక్టర్ విజయ రామ రాజు, కడప సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ సిద్ధార్థ కౌశల్, టీటీడీ జేఈఈఓ వీరబ్రహ్మం, టీటీడీ, జిల్లా స్థాయి ఉన్నతాది. కారులు హాజ రయ్యారు. ఈ సందర్భంగా అధికార, పాత్రికేయ సమావేశంలో టిటిడి జేఈవో వీర బ్రహ్మం మాట్లా డుతూ ఏప్రిల్ 16వ తేదీ సాయంత్రం అంకురార్పణ కార్య క్రమం నుంచి ఆగమ శాస్త్రం ప్రకారం సాంప్రదాయ పద్ధంగా కోదండ రామ స్వామి బ్రహ్మోత్స వాలకు నాంది పల కడం జరుగు తుందని 17వ తేదీ శ్రీరామ నవమి



మిగతా 2 లో

## పార్టీ విజయానికి కృషి చేయండి

**- కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**

**- టిడిపి నుండి వైసీపీలోకి భారీ చేరికలు**

**- సతీష్ ఆధ్వర్యంలో 600 కుటుంబాలకు పార్టీ కండువా కప్పిన ఎంపి అవినాష్**



2 లో

# పార్లమెంటు బరిలో మాజీ సీఎం

మొదటి పేజీ తరువాయి

కలిసి వస్తాయని అంచనాలలో కిరణ్ కుమార్ రెడ్డి బరిలో దిగుతున్నారు. రాజంపేట ప్రస్తుత ఎంపీ మిధున్ రెడ్డి కి కిరణ్ కుమార్ రెడ్డే దీటైన అభ్యర్థి అవుతారని పలువురు వ్యాఖ్యా నిస్తున్నారు. దీనికి తోడు గతంలో కూడా పెద్దిరెడ్డి వర్గానికి, నల్లారి వర్గానికి రాజకీయ వైరం ఉండడం, ఇది గత అనేక ఎన్నికల్లో ప్రజలు ప్రత్యక్షంగా చూసి ఉండడంతో ఈసారి ఎంపీ బరిలో ప్రస్తుత లోక్ సభ ప్యానల్ స్పీకర్ మిథున్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మధ్య పోరు ఆసక్తికరంగా మారనుంది. అన్నమయ్య జిల్లాలో వైఎస్ఆర్సిపి చాలా బలంగా ఉండడం, ముఖ్యంగా పెద్దిరెడ్డి కుటుంబ హవా ఈ పార్లమెంట్ నియోజక వర్గంలో అధికంగా ఉండడం వైసిపికి కలిసివచ్చే అంశాలైనా, నల్లారి కుటుం బానికి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండడం, కిరణ్ కుమార్ రెడ్డి తమ్ముడు పీలేరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తుండడం, అన్ని నియోజకవర్గాల లోనూ అన్ని పార్టీల వారితో నల్లారికి పరిచయం ఉండడం, ఇటీవల జాతీయ పార్టీ అయిన బిజెపి పుంజుకోవడం, అయోధ్య ఎఫెక్ట్ తొ హిందువుల చూపు బిజెపి పై ఉండడం, టిడిపి జనసేన కలయికతో గెలుపు పై నల్లారి ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరి మాజీ ముఖ్యమంత్రి పార్లమెంటు సభ్యునిగా విజయం సాధిస్తారో లేదో వేచి చూడాలి.

# ఒక్కసారిగా మలుపు తిరిగిన బద్వేలు అసెంబ్లీ రాజకీయాలు

### -బిజెపిలో చేరిన బద్వేలు టిడిపి ఇన్చార్జి బొజ్జ రోశన్న

### -కాషాయ కండువా కప్పి పార్టీ పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి



బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేలు అసెంబ్లీ రాజకీయాలు ఒక్కసారిగా ఊహించని మలుపు తిరిగాయి బద్వేల్ అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ బొజ్జ రోషన్న సోమవారం కడపలో బిజెపిలో చేరారు బిజెపి జిల్లా అధ్యక్షుడు శశి భూషణ్ రెడ్డి ఆయనకు కాషాయకాండ కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు నీటి పారుదల శాఖలో ఉన్నత ఉద్యోగం చేస్తున్న బొజ్జ నాలుగు నెలల క్రితం తన ఉద్యోగానికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు తెలుగుదేశం పార్టీలో ఆయన ఎంతో ఉత్సాహంగా పని చేశారు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆ తనయుడు పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విజయం కోసం పని చేశారు ఆయన సేవలు గుర్తించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బద్వేల్ అసెంబ్లీ టిడిపి ఇన్చార్జిగా నియమించారు దీంతో ఆయన మరింత ఉత్సాహంగా పనిచేయడం జరిగింది ఊహించని విధంగా తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీలు పొత్తు పెట్టుకోవడం జరిగింది పొత్తులో భాగంగా కడప జిల్లాలో బద్వేలు జమ్మలమడుగు అసెంబ్లీ స్థానాలు బిజెపికి కేటాయించారు దీంతో చివరి వరకు ఉండి తప్పనిసరి పరిస్థితుల్లో బొజ్జ సోమవారం మధ్యాహ్నం కడపలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు

## బద్వేలు అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా బొజ్జ రోశన్న?

బద్వేలు అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా బొజ్జ రోశన్న పేరు దాదాపు ఖరారు అయినట్టు రాజకీయ వర్గాల సమాచారం. పొత్తుల్లో భాగంగా తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలు రోషన్నకు మద్దతు ఇవ్వవలసి ఉంది రాజకీయ ఎత్తులో భాగంగా ఇప్పటివరకు టిడిపి ఇన్చార్జిగా ఉన్న బొజ్జ అందుకే బిజెపి కండువా కప్పుకున్నట్లు సమాచారం.నిన్నటి వరకు బిజెపి బద్వేలు అసెంబ్లీ అభ్యర్థిగా రోషన్ ఉప ఎన్నికల్లో పోటీ చేసిన సురేష్ పేర్లు వినిపించాయి వీరిద్దరూ స్థానికులు కా కాదు దీంతో అందరికీ పరిచయం ఉన్న స్థానికుడైన బొజ్జ రోశన్నకు బిజెపి టికెట్ కేటాయిస్తుందని సమాచారం.

# అతనెవరు?

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం రైల్వే కోడూరు నియోజకవర్గం లో ఎక్కడ చూసినా ఒకటే మాట. ఇంతకీ అతను ఎవరు, ఏ ఊరు అతను, ఏ పార్టీ , ఇంతకుముందు ఎప్పుడూ చూడలేదే, అసలు కార్యకర్తలకే పరిచయం లేదే, మరి టికెట్టు ఎలా వచ్చిందబ్బా అంటూ జనసేన అభ్యర్థి వివరాల కోసం నియోజకవర్గ పలు పార్టీల నాయకులు ప్రజలు కూడా ఆరా తీస్తూ చర్చించుకుంటున్నారు. గత కొద్ది కాలం వరకు రైల్వే కోడూరు నియోజకవర్గంలో టిడిపికి అనుకూల పవనాలు ఉన్న ఉమ్మడి పొత్తు, నాయకుల మధ్య వివాదాలు తొ టిడిపి అధిష్టానం ఈ నియోజకవర్గాన్ని జనసేన కేటా యించింది. ఆదివారం రాత్రి జనసేన అభ్యర్థిగా పెనగలూరు మండలానికి చెందిన వ్యక్తి ని ప్రకటించడంతో అందరూ షాక్ గురయ్యారు. ఎందుకు అంటే ఆయన ఎవరో ఈ నియోజకవర్గంలో చాలా మందికి తెలియదు. అసలు జనసేన పార్టీలో నియోజకవర్గంలో పనిచేసే నాయకులకు గానీ, కార్యకర్తలకు గాని అసలే తెలీదు. ఇక సామాన్య ప్రజల గురించి చెప్తే వాళ్ళ ముఖంలో ఆశ్చర్యం వేస్తుంది. ఇలా ఎందుకు జరుగుతుంది అంటే జనసేన అభ్యర్థి నిన్నమొన్నటి వరకు రాజకీయాలకు సంబంధమే లేదు. కానీ జనసేన అభ్యర్థిత్వం కోసం బాగానే కష్టపడాలని తెలుస్తుంది. ముఖ్యంగా ప్రజల్లో ఈ అనాసక్తి ఏర్పడడానికి ముఖ్య కారణం గత కొన్ని సంవత్సరాలుగా టిడిపి తరపున అనేకమంది నాయకులు టికెట్ కోసం భారీగా ప్రయత్నించారు. కొందరు అయితే రాష్ట్ర స్థాయిలోనే గుర్తింపు పొంది టికెట్ ఇస్తే గెలిచేంత ఇమేజ్ ను సంపాదించు కున్నారు. అయితే కర్ణుడు చావుకి సవాలక్ష కారణాలు అన్నట్లు ఇక్కడ టీడీపీ నాయకుల మధ్య ఉన్న విభేదాలతో ఒకరికి టికెట్ ఇస్తే మరొకరు వ్యతిరేకత చూపే అవకాశం ఉండడం, ఎవరిని కాదనే పరిస్థితుల్లో అధిష్టానం ఆత్మ రక్షణలో పడడంతో, ఈ తలకాయ నొప్పి వదిలించుకునేందుకు గెలుపు అవకాశాలే లేని జనసేన పార్టీకి రైల్వే కోడూరు నియోజవర్గానికి కేటాయించింది. పోనీ జనసేన అయిన ప్రజలతో మమేకమై, ఇక్కడ పరిచయం ఉన్న వ్యక్తిని అభ్యర్థిగా ప్రకటిస్తుందేమోనని ఆశపడిన జన సైనికులకు, ఉమ్మడి పార్టీల నాయకులకు ఆదివారం వచ్చిన అభ్యర్థి ప్రకటనతో అతను ఎవరో తెలుసుకునేందుకు వివిధ మార్గాలలో ఆరా తీయాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే, రైల్వే కోడూరు రాబోయే ఎన్నికల్లో ఏమాత్రం ప్రభావం చూపగలరో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇందులో ఎవరు తప్పు లేకపోయినా ప్రస్తుత అభ్యర్థి ఈ నియోజకవర్గానికి పరిచయం లేని వ్యక్తి కావడం , ఈ నియోజకవర్గ టికెట్ ను ఆశించి చాలామంది ప్రయత్నిస్తు ప్రజల్లో ఉండడంతో అభ్యర్థి ప్రకటనపై చాలామంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## చక్రం తిప్పింది ఎవరు?

జనసేన అభ్యర్థి ప్రకటన వెనక చక్రం తిప్పిందెవరు అంటూ పలువురు రైల్వే కోడూరు నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించే సమయంలో ఇతర పార్టీల అభిప్రాయాలు కూడా తీసుకుంటారు కాబట్టి మరి ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన టిడిపి నుండి ముఖ్యమైన నాయకులే అతనికి అండగా నిలిచి, సహకరిస్తామని హామీ ఇవ్వడంతోనే నియోజకవర్గానికి అంతగా పరిచయం లేకపోయినా ఆయన టికెట్ దక్కించుకున్నారని, మరి టిడిపిలో ఉన్న గ్రూపు తగాదాలతో ఒకరికి టికెట్ వస్తే మరొకరు ఉనికి కోల్పోయే ప్రమాదం ఉండడంతో పక్కా ప్రణాళికల ప్రకారమే జనసేనకు టికెట్ కేటాయించేలా, ఆర్థికంగా బలంగా ఉన్న అభ్యర్థిని రంగంలో దింపేలా ప్రణాళికలు సిద్ధం చేశారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## అభ్యర్థి ప్రకటనపై పలువురు అసంతృప్తి

జనసేన అభ్యర్థి ప్రకటనపై పలువురు నాయకులు, కార్యకర్తలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అనేక సంవత్సరాలుగా పనిచేసిన వారికి కాకుండా, ఏమాత్రం ప్రజల్లో లేని కార్యకర్తలకు సంబంధం లేని వ్యక్తులకు ఎలా టికెట్ కేటాయిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏ విధానంతో టికెట్ కేటాయించారు తెలియదు కానీ, తాము మాత్రం చాలా అసంతృప్తి లోనయ్యామని, కనీసం అభ్యర్థి ప్రకటనలో కార్యకర్తలు నాయకుల మనోభావాలను కానీ, అభిప్రాయాలను కానీ పరిగనలోకి తీసుకోలేదని, తమకు ఏమాత్రం తెలియని వ్యక్తికి తాము ఎన్నికలలో ఎలా సహకరించగలమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తానికి జనసేన అభ్యర్థి టికెట్ అయితే దక్కించుకున్నారు కానీ, ప్రస్తుతం మాత్రం నియోజకవర్గంలో అతను గుర్తింపు తెచ్చుకునేందుకు భారీగానే కష్టపడవలసిన అవసరం ఉంది. మరి నెల రోజుల లోపు ఏమీ అద్భుతం సృష్టిస్తారు వేచి చూడాల్సిందే.

మొదటి పేజీ తరువాయి

# ఏప్రిల్ 17 నుంచి 25వ తేదీ వరకు కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు

నుంచి 25వ తేదీ పుష్క యాగం కార్యక్రమంతో కోదండరామస్వామి బ్రహ్మోత్స వాలు సమాప్తం అవుతాయన్నారు. ముఖ్యంగా 17 వ తేదీ శ్రీరామ నవమి 22వ తేదీ రాత్రి పండు టన్నెలలో టిటిడి ఆధ్వర్యంలో వేద పఠన అర్చక బృందం సమక్షంలో భక్తుల సమక్షంలో నిర్వహించే సీతారామ కళ్యాణోత్స వానికి 23వ తేదీ రథోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తారన్నారు. కావున టీటీడీ అధికారులు జిల్లా క్షేత్రస్థాయి ఉన్నతాధికారులతో సమ న్వయం పొంది బ్రహ్మోత్సవాలకు కళ్యాణోత్సవం తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎటు వంటి లోటుపాట్లు లేకుండా అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని అంతటి బృహత్తర బాధ్యత తమపై ఉందని ఎక్కడ కూడా రాజీ లేకుండా ఒక ప్రణాళిక ప్రకారం బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలన్నారు. గతంలో జరిగిన అనుభవాలను లోటుపాట్లను దృష్టిలో ఉంచుకొని సీతా రామ కళ్యాణాన్ని దిగ్విజయం చేయాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయ పరచుకొని బ్రహ్మోత్సవాల అభివృద్ధి ఏర్పాట్లు పూర్తి చేయా లన్నారు. ఏప్రిల్ 16వ తేదీ అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై 17వ తేదీ శ్రీరామనవమి, ఏప్రిల్ 20వ తేదీ హనుమంత సేవ, 21వ తేదీ గరుడ వాహనం, 22వ తేదీ సీతారామ కళ్యాణం, 23న రథో త్సవం, 25న చక్ర స్నానం, 26వ తేదీ పుష్పయాగంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. అనంతరం కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు మాట్లా డుతూ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా సీతారామ కళ్యాణోత్సవం రోజు కార్య క్రమాన్ని తిలకించేందుకు వేల సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యం లో టిటిడి, జిల్లా స్థాయి అధికారులు కలసికట్టుగా పని చేసి మౌలిక సౌక ర్యాలు కల్పించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా భద్రత ఏర్పాట్లు, పార్కింగ్ ,అన్న ప్రసాదాల వితరణ, మరుగుదొడ్లు ,నిరంతర విద్యుత్ సరఫరా, ఆరోగ్య ప్రధమ చికిత్స కేంద్రాలు, భక్తుల రాక పోకలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం, సైన్ బోర్డులు ,పారిశుధ్యం, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితరాలపై అధికారులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ మాట్లాడుతూ టీటీడీ విజిలెన్స్ సిబ్బంది, పోలీసు అధికారులు సిబ్బంది బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తులకు దిట్టమైన భద్రత ఏర్పాట్లు కల్పించాలన్నారు. ఈ మేరకు ఆయన దిశా నిర్దేశితాన్ని తెలియ జేశారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాట్లపై చర్చించడం జరిగింది. అయినప్పటికీ ఉన్నతాధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ ఎటువంటి అపశృతులు కలగకుండా ఈ ఏడాది కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, నరసింహ కిషోర్, షణ్ముఖ కుమార్, నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీవో నటేష్ బాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# పార్టీ విజయానికి కృషి చేయండి

### - కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

### - టిడిపి నుండి వైసీపీలోకి భారీ చేరికలు

### - సతీష్ ఆధ్వర్యంలో 600 కుటుంబాలకు పార్టీ కండువా కప్పిన ఎంపి అవినాష్

వేంపల్లె మేజర్‌న్యూస్:రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడి కృషి చేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కోరారు. సోమవారం మాజీ ఎమ్మెల్సీ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి స్వగృహంలో భారీ ఎత్తున టిడిపి నుంచి వైఎస్సార్‌సీపీలోకీ చేరారు. వీరిని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి స్వాగతం పలికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. దాదాపు 600 కుటుంబాలు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీలోకీ భారీ చేరికలు మొదలైనట్లు తెలిపారు. ప్రతి రోజూ ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ వైఎస్సార్‌సీపీ స్వాగతం పలుకుతుందని ఎంపి అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు సేవ చేసే విధంగా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపికీ భారీ మెజార్టీ వచ్చేలా అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. అలాగే ఈనెల 27న సిఎం జగన్ తలపెట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇడుపులపాయ నుంచి మొదలై కమలాపురం నియోజకవర్గం మీదుగా ప్రొద్దుటూరులో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ బహిరంగ సభకు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి పాలనకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలోకీ చేరామన్నారు. గడిచిన ఈ ఐదేళ్ల కాలంలో పేద ప్రజలకు చాలా మేరకు లబ్ధి పొందారన్నారు. నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సిఎం జగన్ దేనన్నారు. మళ్లీ వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని, సిఎం జగన్ కు భారీ మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ తదితర వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెను చంద్రబాబుకు బహుమతిగా ఇస్తాం టీడీపీ అధినేత ఆదేశాలు పాటిస్తాం...



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు టీడీపీ పార్టీ కార్యాలయంలో సోమవారం ములకలచెరువు, తంబళ్లపల్లె, కురబలకోట మండలాల సంబంధించిన మండల కన్వీనర్లు, క్లష్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, బూతు కన్వినర్ల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ అభ్యర్థి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఎన్నికల ప్రచార నిమిత్తం ప్రజల్లోకి వెళ్లాలని మన ప్రభుత్వ మానిఫెస్టో మరియు అందించనున్న సంక్షేమ పథకాలను గడప గడపకు బలంగా తీసుకువెళ్ళాలి అని సూచించారు. అందుకు పార్టీ సూచించిన విధంగా ప్రచార కార్యక్రమాలు విధిగా నిర్వహించాలని సూచించారు.అనంతరం రాష్ట్రపార్లమెంటరీ కార్యదర్శి పర్వీన్ తాజ్ మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అరాచ కాలను అంటగట్టి, విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పార్టీ కార్యక్రమాలను విధిగా నిర్వహించాలని సమిష్టి గా కృషి చేసి అందరం కలసి జయ చంద్రా రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని అధినాయకుడు నారా చంద్ర బాబు నాయుడుకు బహుమతి ఇవ్వాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గ పరిశీలకులు గురువారెడ్డి,మూడు మండలాల కన్వీనర్లు పాలగిరి సిద్ద, వైజీ సురేంద్ర, రెడ్డప్పరెడ్డి మరియు ముఖ్యనాయకులు మూడు మండలాల క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇంచార్జీ లు బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## షాజహాన్ బాషా గెలుపు కోసం చిత్తశుద్ధితో పనిచేస్తాం

- టిడిపి సీనియర్ నాయకులు జయరాం యాదవ్ స్పష్టం



మదనపల్లె, మేజర్‌న్యూస్:అన్నమయ్య జిల్లా,మదనపల్లె నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా గెలుపు కోసం చిత్తశుద్ధితో పనిచేస్తామని టిడిపి సీనియర్ నాయకులు రాశిమాని జయరాం యాదవ్ ఆయన తనయుడు మదనపల్లె రూరల్ మండల తెలుగు యువత అధ్యక్షుడు రాశిమాని వెంకటరమణ యాదవ్ స్పష్టం చేశారు.సోమవారం ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషాని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ షాజహాన్ బాషా పాలనపై మంచి పట్టు ఉన్న నాయకుడని, అదే విధంగా నియోజకవర్గం ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నా రన్నారు. గతంలో నియోజకవర్గాన్ని ఆయన ఎంతో అభివృద్ధి చేశారన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఆయన ఘన విజయం సాధిస్తారని, నియోజక వర్గాన్ని మళ్ళీ అభివృద్ధి పథంలో నడిపిస్తారని స్పష్టం చేశారు. షాజహాన్ బాషా గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్,నాగూర్ వలి,షంషీర్, బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలో నగదు పట్టుకున్న సీఐ



మదనపల్లి మేజర్‌న్యూస్ :పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించి నగదును సీజ్ చేశారు. మదనపల్లి రూరల్ సర్కిల్ సీఐ సద్గురుడు తెలిపిన వివరాల ప్రకారం.. కురబలకోట మండలం అంగళ్లులో సోమవారం ఎన్నికల నిబంధనల దృష్ట్యా సీఐ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేసినట్లు తెలిపారు. బెంగళూరు నుంచి కడప వైపు 3 5.1,20,000 పట్టుబడిందన్నారు. నగదుకు ఎలాంటి రసీదులు లేకపోవడంతో సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

## జనసేనాని పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తే సహించేది లేదు

- ముద్రగడ పద్మనాభంకు బలిజ నాయకులు హెచ్చరిక



మదనపల్లె,మేజర్‌న్యూస్: వైసిపి నాయకుడు ముద్రగడ పద్మనాభం నోరు అదుపులో పెట్టుకోవాలని జనసేన పార్టీ మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు.సోమవారం స్థానిక బర్మా వీధిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బలిజ సంఘం నాయకులు ముద్రగడ పద్మనాభంపై విరుచుకుపడ్డారు.ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ఓడిస్తామని అనడం సిగ్గుచేటని,పవన్ కళ్యాణ్ ఓటమికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఎంపీ మిథున్ రెడ్డి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వీరిద్దరి గురించి రాష్ట్రవ్యాప్తంగా బలిజ కులస్తులందరూ ఏకమై వీరిని ఓడించాలని పిలుపునిచ్చారు.వైకాపా ప్యాకేజీలకు అమ్ముడుపోయిన ముద్రగడ పద్మనాభం రాయలసీమ వ్యాప్తంగా ఎన్నికల ప్రచారానికి వస్తే కోడిగుడ్లు,టమోటాలతో స్వాగతం పలికేందుకు బలిజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాపు నాయకుడై ఉండి పవన్ కళ్యాణ్ పై అసత్య ఆరోపణలు చేసి వైకాపాలో చేరిన ఆయనేంటో బలిజ కులస్తులకు తెలుసన్నారు.ముద్రగడ పద్మనాభం, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలు బలిజల చేతిలో ఓటమి పాలు కావడం తథ్యమన్నారు. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మదనపల్లి జిల్లా కాకపోవడానికి కారణం మీరు కాదా అని నిలదీశారు.బిటి కళాశాలను యూనివర్సిటీ చేస్తామని ఉత్తుత్తి జీవోలు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారని,బైపాస్ రోడ్డులో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని మిథున్ రెడ్డి ఏర్పాటు చేయలేదని, కొంత మంది కులస్తులు చందాలు వేసుకుని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలో మిథున్ రెడ్డిని వైసీపీ ఎమ్మెల్యేలు ఓటమికి కృషి చేస్తామన్నారు.ఈ సమావేశంలో బలిజ కులస్తులు శ్రీరామ రామాంజనేయులు, దారం హరి ప్రసాద్,దారం అనిత,కాపు సంఘం జిల్లా నాయకుడు గిరీష్,శేఖర్, బోర్వెల్ నాగరాజ,వైశ్య బ్యాంక్ రమణ,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్: రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని రైల్వేకోడూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గోశాల దేవి తెలిపారు. సోమవారం రైల్వే కోడూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరిగిం దన్నారు రాష్ట్రంలో షర్మిలారెడ్డి రాకతో పార్టీ కార్యక్రమాలు రూపొందుకున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎక్కడా విభేదాలు లేవని తెలిపారు కాంగ్రెస్ మేనిఫెస్టో ను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. రైల్వే కోడూరు లో కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేస్తుందని పేర్కొ న్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు కదిరిగాళ్ళ శాంతయ్య తదితరులు పాల్గొన్నారు

## జగనన్న సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష.... చింతల రామచంద్రారెడ్డి



పీలేరు మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అని ఎన్నికల సమయంలో అందరూ ఓట్లు వేసి నాతోపాటు ఎంపీ మిథున్ రెడ్డిని గెలిపించాలని పీలేరు శాసనసభ్యుడు చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. కలకడ మండలంలో ఏనుగొండ పాలెం లో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. జగనన్న పై ఓటర్లు చాప కింద ఉన్నారని ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు కూడా లక్షలాది రూపాయలు లబ్ధి పొందాలని ఆయన మళ్లీముఖ్యమంత్రి అయిన తర్వాత ఇంతకంటే రెండింతలు అభివృద్ధి చేస్తారని ఎన్నికల తర్వాత కడప జిల్లా నుండి పీలేరు నియోజకవర్గానికి సాగునీరు తాగునీరు తీసుకొస్తామని ప్రతి ఇంటికి ఆరో ప్లాంట్ల ద్వారా ఉచిత నీటి సరఫరా చేస్తామని ఆయన తెలిపారు. దారిద్ర రేఖకు దిగువగా ఉన్నవారు. ఎంతో అభివృద్ధి చెందారని ప్రతిపక్ష పార్టీ అధికారంలోనికి వస్తే ఉన్న సంక్షేమ పథకాలన్నీ రద్దు చేస్తారని. సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు వాలం టరీల వ్యవస్థ మూతపడతాయని చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అభిమానులు కార్యకర్తలు మహిళలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

## కత్తులతో దాడి నలుగురికి గాయాలు - ఇరు వర్గాలపై కేసు నమోదు



వేంపల్లె, మేజర్‌న్యూస్:స్థానిక గండిరోడ్డులో ఆదివారం రాత్రి మద్యం సేవించి కత్తులతో దాడికి దిగారు. నలుగురికి గాయాలయ్యాయి. ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు వేంపల్లె సీఐ చాంద్ బాషా వివరాలు వెల్లడించారు. గాయపడిన వారిని స్థానికులు గమనించి 108 సిబ్బందితో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే పట్టణంలోనీ శ్రీరామనగర్ కాలనీకి చెందిన శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు నరసింహులు, శివ శ్రీనివాసులు ముగ్గురు మద్యం సేవించి ఉండగా... నాగేంద్ర అనే వ్యక్తి అసభ్యకరంగా మాట్లాడడంతో పాటు దాడికి దిగాడు. ముగ్గురికి కత్తి గాయాలు అయ్యాయి. అలాగే కత్తితో గాయపరిచిన వారు నాగేంద్రను వెంబడించి తీవ్రంగా కత్తి గాయాలు చేశారు. దీంతో ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## అయ్యప్ప స్వామి పుట్టినరోజున పంచామృత అభిషేకం



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం తెల్లవారుజామున 5 గంటల నుండి శ్రీ అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా (ఆరట్టు) అయ్యప్ప స్వామికి తులసి సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు పంచామృత అభిషేకం నిర్వహించారు. తెల్లవారుజామున నుండి స్వామివారికి శాస్త్రుతంగా వేదమంత్రాలతో పూజలు జరిగాయి .అయ్యప్ప భక్తులచే స్వామి భజనలతో ఆలయం మారుమోగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు ఆర్టీసీ శ్రీధర్, రంగనాయకులు, యోగ గురూజీ గురివిరెడ్డి, ప్రగతి శ్రీనివాస్, మధు, భరత్, సునీల్, డిస్కో రమణ, సుబ్రహ్మణ్యం, బండారి శ్రీను, బ్రూస్లీ భక్తులు పాల్గొన్నారు. పూజ అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

## అంజద్ భాష మూడో సారి గెలుపు తథ్యం



కడపఅర్బన్, మేజర్‌న్యూస్ ముచ్చటగా మూడోసారి వైఎస్ ఆర్సీపీ తరుపున సీటు దక్కించు కున్న డిప్యూటీ సీఎం అంజద్ భాష మూడో సారి విజయం సాధించ బోతున్నారని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు, బేడ బుడగజంగం సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు డి.శ్రీరాములు అన్నారు ఆ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో పాటు పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డి.శ్రీరాములు మాట్లాడుతూ అంజద్ భాషా కడప పట్టణంలో ప్రజల మధ్య అనునిత్యం వుంటూ పలు సమస్యలను సహృదయంతో విని వాటిని వెంటనే పరిష్కరిం చేవారని, మనసున్న మానవత్వం గల మంచి మనిషి అని అన్ని కులాలతో పాటు అట్టడుగున వుంటే బేడ బుడగజంగాలను ఎస్సీలుగా గుర్తించుటకు క్యాబినెట్‌లో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. అదే విధంగా డిప్యూటీ సీఎంగా కూడా పదవులను అలంకరించి ప్రజలకు మరింత సేవలు అందించిన ఆయనను ముచ్చటగా మూడోసారి కూడా ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బంగారు నాగయ్య యాదవ్, సంక్షేమ సంఘం కులనాయకులు డి.అల్లురయ్య, సి.పెంటయ్య, సి.చంద్రయ్య, డి.నాగరాజు, డి.దస్తగిరి, సి.గోవిందు, పి.సాయి, కే.మధు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని డ్రగ్ మాఫియా కేంద్రంగా మార్చేశారు : బత్యాల



రాజంపేట, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని డ్రగ్స్ మాఫియా కేంద్రంగా మార్చేశారని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ టీడీపీ బత్యాల చంగల్‌రాయుడు ధ్వజమెత్తారు. జగన్ పాలనలో మాదక ద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతున్నాయని తెలిపారు దేశంలో ఎక్కడ గంజాయి దొరికిన ఆ మూలాలన్నీ జగన్మోహన్ రెడ్డి పాలన తీరు తెలిపేలా ఉంటున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ మారుమూల గ్రామానికి వెళ్లిన కిల్లి కొట్టులోకి వెళ్లిన గంజాయి డ్రగ్స్ దొరుకుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం విక్రయించే నాసిరకం మద్యం తాగడంతో పలువురు పేదలు కూడా మరణించారన్నారు. అదేవిధంగా కొంతమంది రోజువారి కూలీలు ఇల్లు పోగొట్టుకుని రోడ్డున పడ్డారని ఆరోపించారు. గంజాయి డ్రగ్స్ తో కోట్ల రూపాయలు దోచుకోవాలని ఉద్దేశంతో జగన్ ఒక ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసుకొని పాఠశాల పిల్లల నుంచే విద్యార్థులను యువతను టార్గెట్ చేసుకొని వారిని గంజాయి డ్రగ్స్‌కు అలవాటు చేస్తున్నారని తెలిపారు. ఇటువంటి ముఖ్యమంత్రిని వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పి రాష్ట్రం నుంచి తరిమి తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## మా నాన్నను గెలిపించండి -సాయి భరత్



రాజంపేట మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజా సేవ చేస్తున్న తమ తండ్రి అకేపాటి అమర్‌నాథ్ రెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఆకేపాటి సాయి భరత్ రెడ్డి కోరారు. సోమవారం రాజంపేట మున్సిపాలిటీ 28వ వార్డు కౌన్సిలర్ చప్పిడి రఘురామి రెడ్డి ఆధ్వర్యంలో గడప గడప కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఆకేపాటి సాయి భరత్ రెడ్డి ప్రతి గడపకు వెళ్లి తన తండ్రి ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి గత 40 సంవత్సరాలుగా రాజంపేట ప్రజలకు సేవ చేస్తున్నారని గుర్తు చేశారు. తమ తండ్రికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఓటరును కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సప్పిడి సుధాకర్ రెడ్డి, ఖలీల్, నాసిక్, పట్టణ జెసిఎస్ కన్వీనర్ వడ్డే రమణ, పార్టీ నాయకులు డీలర్ సుబ్బరామిరెడ్డి, మహిళ నాయకురాలు మిరియాల సురేఖ, సుబ్బరాజు, దండు గోపి, అమర, శంకర్ శెట్టి, ముమ్మడి నాగరాజు,బొజ్జ పెంచలయ్య,మందపల్లి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపి నుంచి వైసీపీలో చేరిన పలు కుటుంబాలు



పులివెందులటౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన లో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పులివెందుల పట్టణంలోని నగరిగుట్ట, క్రిస్టియన్ లైన్‌లోని దాదాపు 50 కుటుంబాలు వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు. వారందరికీ ఎంపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తకు వైసీపీ పార్టీ అండగా ఉండి వారికి పార్టీలో సముచిత స్థానాన్ని కల్పిస్తుందని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషిచేసి రాబోయే ఎన్నికల్లో మన టార్గెట్ 175 కు 175 స్థానాల్ని కైవసం చేసుకునేలా అడుగులు వేయాలని తెలిపారు. ఈనెల 27వ తేదీ నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న బస్సు యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని పార్టీ విజయానికి దోహదపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీదే విజయం

**వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి**



పులివెందుల టౌన్, మేజర్‌న్యూస్: వైఎస్‌ఆర్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వి. రామ్ లక్ష్మణ్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని రామ్ లక్ష్మణ్ రెడ్డి అయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అభ్యున్నతి కోసం పని చేస్తూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వైయస్ అవినాష్ రెడ్డి, రామ్ లక్ష్మణ్ రెడ్డికి సూచించారు. అనంతరం రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ 175 నియోజకవర్గాలలో విజయదుందుభి మోగిస్తుందని పులివెందుల నియోజకవర్గం లో వైయస్ జగన్మోహన్ రెడ్డి కి లక్ష ఓట్ల మెజారిటీ కడప ఎంపీగా వైయస్ అవినాష్ రెడ్డికి నాలుగు లక్షల ఓట్ల మెజార్టీ వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. తనకు వైఎస్‌ఆర్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కి, వైఎస్ కుటుంబానికి రుణపడి ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్ సీపీ విద్యార్థి విభాగం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శేగిరెడ్డి గంగిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ స్థానిక పురపాలక పరిధిలో 30వ వార్డులో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం శేగిరెడ్డి గంగిరెడ్డి నాయకత్వంలో స్థానిక కౌన్సిలర్ మీగడ దీప్తి,చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేగిరెడ్డి గంగాధర్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ మల్లికార్జున యాదవ్, రమణారెడ్డి, ఇంద్ర రెడ్డి, మాధవ రెడ్డి, మార్తల లక్ష్మి రెడ్డి, నారాయణ రెడ్డి, చెన్నా రెడ్డి, వైఎస్‌ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇంటింటి ప్రచారం



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు పట్టణంలోని 9వ వార్డులో సోమవారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగన్న ప్రభుత్వంలో అమలైన సంక్షేమ పథకాలు నవరత్నాల పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించామని ప్రజలకు తెలిపారు. ఇంకా ఎవరైనా అర్హులైన లబ్ధిదారులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియచేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా 2వ సారి జగనన్న అవకాశంకల్పించారని మీకు మరింత సేవ చేయడానికి ముందుకు వచ్చానని ప్రతి ఒక్కరు తనకు, ఎంపీ అభ్యర్థి అయిన అవినాష్ రెడ్డిని, మరొకసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించు కోవలసిన భాద్యత మన అందరిదీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెప్సీ వేణు, చంద్ర, కో ఆప్షన్ నెంబర్ గజ్జల లక్ష్మయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పాలగిరి శ్రీనివాస కుమార్ రాజు**



రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ : టిడిపి, ఎన్‌డిఎ కూటమిలో భాగంగా రాజంపేట బిజెపి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డిని జిల్లా వాసులు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాసకుమార్ రాజు కోరారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించిన వ్యక్తిని ఎంపిగా గెలిపిస్తే జిల్లా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలో రాబోవు రోజుల్లో జరగనున్న ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేసారు. వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలు అన్ని విధాల నష్టపోయారన్నారు. ఇటువంటి తరుణంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలన్నా , రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలన్న అది ఎన్‌డిఎ కూటమితోనే సాధ్యపడుతుందని తెలిపారు. పార్టీ జెండాలు వేరైనా ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, భావి తరాల భవిష్యత్ వారి లక్ష్యం అని గుర్తుచేశారు. పేదరికం లేని దేశాన్ని నిర్మించాలనే ఎన్డీఏ మన రాష్ట్రానికి చాలా అవసరమని, కేంద్రంలో ఎన్డీఏ కూటమికి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి ఓటు వేసే గెలిపించి అటు దేశ అభివృద్ధిలో ఇటు రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా వాసులకు శ్రీనివాస్ కుమార్ రాజు విజ్ఞప్తి చేశారు.

## బద్వేలు అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎన్.డి.విజయజ్యోతి**



గోపవరం, మేజర్‌న్యూస్: బద్వేలులో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతో సాధ్యం. బద్వేలులో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.డి. విజయ జ్యోతి పేర్కొన్నారు సోమవారం గోపవరం మండలంలోని వివిధ పంచాయతీల నాయకులతో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కానీ కేంద్రంలో కానీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ అభయం కింద ప్రతి పేద మహిళలకు ప్రతినెల 5000 రూపాయలు ఇస్తుందన్నారు. అదే కాకుండా మహాలక్ష్మి పథకం కింద సంవత్సరానికి 100000 రూపాయలు ఇస్తుందన్నారు ఇది కాకుండా గ్యాస్ 500కే ఇస్తుందన్నారు రైతులకు గిట్టుబాటు ధర రైతులకు రుణ మాపి అందువల్ల కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వేయించవలసిందిగా కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి జకరయ్య, రామచంద్రారెడ్డి, సాంబయ్య, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లిలో 27న చంద్రబాబు సభ..

### మదనపల్లెను జిల్లాగ చంద్రబాబు ప్రకటిస్తారని చెప్పిన షాజహాన్..



మదనపల్లె మేజర్‌న్యూస్:మదనపల్లిలో ఈనెల 27న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సభ జరుగుతుందని మదనపల్లి టిడిపి జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాష తెలిపారు. సోమవారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి చంద్రబాబు పర్యటన వివరాలను తెలియజేశారు. బుధవారం సాయంత్రం పుత్తూరు నుంచి మదనపల్లెకు హెలికాప్టర్లో చంద్రబాబు చేరుకుని స్థానిక బెంగళూరు బస్టాండులో 6.30 గంటలకు ఇఫ్తార్ విందు అనంతరం 6.45 గంటలకు బస్టాండ్ వద్దనే బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగిస్తారని పేర్కొన్నారు. చంద్రబాబు సభను విజయవంతం చేయాలని కూటమి శ్రేణులకు మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాష పిలుపు నిచ్చారు. బహిరంగ సభలో ఎన్ఆర్సి సీఏఏ పైన చంద్రబాబు నాయుడు స్పష్టత ఇస్తున్నట్లు ప్రకటించిన షాజహాన్ బాష100% మదనపల్లె జిల్లాగా చంద్రబాబు మదనపల్లె సభలో ప్రకటిస్తున్నారని షాజహాన్ భాష తెలిపారు. అలాగే బీజేపీతో ఏ కారణాల చేత పొత్తు పెట్టుకున్నది వివరిస్తారన్నారు. పోలవరం పూర్తి చేయడానికి పొత్తు పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు ఆర్ జె వెంకటేష్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శిలు దారం అనిత, జంగాల శివరాం, తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు, రాటకొండ మధుబాబు, దారం హరి, బసినికొండ రఫీ, తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి అభ్యర్థిగా ఘనవిజయం సాధిస్తాం

### జనసేన అభ్యర్థి డాక్టర్ భాస్కరరావు



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్: జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థి గా ఘన విజయం సాధిస్తామని డాక్టర్ యనమల భాస్కరరావు అన్నారు. సోమవారం సాయంకాలం తులసీరామ్ కళ్యాణ మండపంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను ఇదే నియోజకవర్గంలోని పెనగలూరు మండలం ఎన్ ఆర్ పురం గ్రామానికి చెందిన దళితుడని తనపై నమ్మకంతో జనసేన అభ్యర్థిగా ప్రకటించినందుకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి ఎప్పుడు రుణపడి ఉంటానని ఆయన ఆశీస్సులతో తప్పక మంచి మెజారిటీతో విజయం సాధిస్తానని ఆయన భీమా వ్యక్తం చేశారు. రైల్వే కోడూరు నియోజక వర్గంలో ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. తెలుగుదేశం, బిజెపి,జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఎంపిక చేశారని అన్ని పార్టీల మద్దతుతో గెలిచి ఐదు మండలాల అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని అన్నారు. జనసేన పార్టీ నాయకులు దినకర్ బాబు, దాశరధి, సభాపతి, ఉత్తరాది శివ, రవిచంద్ర టిడిపి నాయకులు మాజీ సర్పంచి శంకరయ్య నాయుడు, మహిళ నాయకులు ఇందిర, రమేష్,చిన్న,సుకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు తీవ్ర గాయాలు..

మదనపల్లి, మేజర్‌న్యూస్ :అగ్నిప్రమాదంలో రైతు తీవ్రంగా గాయపడ్డ ఘటన చౌడేపల్లె మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని కాటిపేరీకి చెందిన బాలసుబ్రహ్మణ్యం వ్యవసాయ బోరు వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఇవి పంటలకు వ్యాపించడంతో ఆర్పేందుకు వెళ్లారు. ఈక్రమంలో ఆయన్ను మంటలు చుట్టేయడంతో తీవ్రంగా గాయ పడ్డాడు. మదనపల్లె జిల్లా అస్పత్రికి తరలించగా ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించారు. నా ఆయన ఆరోగ్యం కుదిరితే పడకపోవడంతో వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్లు సూచించడంతో తిరుపతి రుయాకు వెళ్లారు.

# రాజంపేట సెగ్మెంట్ లో అభ్యర్థులు

# ఇద్దరూ మగధీరులే



పీలేరు మేజర్‌న్యూస్: రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి వెంకటమిథన్ రెడ్డి బిజెపి బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఇద్దరూ మగధీరులే మిథున్ రెడ్డి స్వగ్రామం పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం ఎర్రాతి వారి పల్లి , నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి స్వగ్రామం పీలేరు నియోజకవర్గం కలికిరి మండలం నగిరిపల్లి పుంగనూరు శాసనసభ్యుడు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన యుడు మిథున్ రెడ్డి రాజకీయంగా తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ 2014లో రాజంపేట పార్ల మెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొందారు . ఇతనిపై టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన పురందేశ్వరి ఓటమి పొందారు. 2019లో జరిగిన ఎన్నికలలో 262675 ఓట్ల మెజారిటీతో గెలిచారు ఇతనిపై పోటీ చేసిన టిడిపి అభ్యర్థి డీకే సత్య ప్రభ ఓటమి పొందారు. రాష్ట్ర సహకార శాఖ మంత్రి నల్లారి అమర్నాథ్ రెడ్డి మృతి తర్వాత తనయుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయ వారసత్వం తీసుకొని వాయల్పాడు నియోజకవర్గం నుండి పోటీ చేసి రెండుసార్లు గెలుపొందారు. నియోజకవర్గాల కుదింపులో భాగంగా వాయల్పాడు నియోజకవర్గం కనుమరుగైన పీలేరు నియోజకవర్గం నుండి 2009 లోను 2013 లోను ఆయన గెలుపొందారు. అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న డాక్టర్ వైయస్ రాజ శేఖర్ రెడ్డి ప్రభుత్వంలో చీఫ్ గా ఉంటూ ముఖ్య పాత్ర పోషించారు. దురదృష్ట వశాత్తు రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య మంత్రి అయ్యారు.



పీలేరు నియోజకవర్గం లోని కలి కిరితో పాటు అన్ని మండలాలను వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారు. తెలంగాణ ఏపీ రాష్ట్ర విభజన తరువాత కాంగ్రెస్ పార్టీని వీడి జై సమైక్యాంధ్ర పార్టీని స్థాపించారు. ఆ పార్టీ పీలేరు నియోజకవర్గ అభ్యర్థిగా అతని తమ్ముడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని బరిలో దింపారు. చింతల రామచంద్ర రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు అప్పట్లో కిషోర్ కుమార్ రెడ్డి ఓడిపోయారు. కిరణ్ కుమార్ రెడ్డి కుపీలేరు, మదనపల్లి తంబళ్లపల్లి, రాయచోటి నియోజకవర్గాలలో అందరూ తెలిసిన వాళ్ళే టిడిపి అభ్యర్థిగా రాయచోటికి చెందిన సుగవాసి బాలసుబ్రమణ్యం ను అధిష్టానం ఎంపిక చేసింది. ఆఖరి నిమిషంలో కిరణ్ కుమార్ రెడ్డి కు పార్టీ టికెట్టు ఇవ్వడంతో అభ్యర్థులలో ఎవరు ఎక్కువ ఎవరు తక్కువ అనేది ఓటర్లు అంచనా వేయలేకపోతున్నారు.

## వైభవంగా పుష్పగిరి గిరి ప్రదక్షణ వార్షికోత్సవం

### భారీగా తరలివచ్చిన భక్తులు



చెన్నూరు మేజర్‌న్యూస్:రెండవ కాశీగా పిలవబడే పవిత్ర పుణ్యక్షేత్రం పుష్పగిరి కొండపై పుష్పగిరి పుణ్యక్షేత్రంలో గత మార్చి నెలలో పునః ప్రారంభించిన పుష్పగిరి గిరి ప్రదక్షణ సోమవారంతో సంవత్సరం పూర్తి చేసుకోవడంతో వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు.ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ పుష్పగిరి తీర్థక్షేత్ర ధర్మ పరిరక్షణ సమితి ఆహ్వానం మేరకు పూజ్య శివ చిదానంద సరస్వతి మాతాజీ గిరి ప్రదక్షిణ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరై శ్రీ మాతాజీ భక్తులతో మాట్లాడుతూ గిరి ప్రదక్షణ పునః ప్రారంభించడం ఎంతో గొప్ప కార్యక్రమమని ఈ కార్యక్రమానికి తమను ఆహ్వానించడం ఆనంద దాయకమని శుభ పరిణామని తెలిపారు. పుష్పగిరి క్షేత్రం ఎంతో మహిమాన్విత మైన,చారిత్రాత్మకమైన స్వయంభువుగా వెలసినటువంటి శ్రీ చెన్నకేశవ స్వామి సన్నిధిలో గిరిప్రదక్షిణలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని తెలిపారు.భక్తులు భగవన్ నామస్మరణతో స్వామిజితో పాటు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు.ఈ సందర్భముగా విచ్చేసిన వేలాది భక్తులకు చల్లని మజ్జిగ,మంచినీటి సౌకర్యంతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు.చెన్నూరు కొత్త రోడ్డు నుంచి ఆధ్యాత్మికవేత్త స్వచ్ఛంద నిర్వాహకుడు బుడ్డాయిపల్లి గ్రామానికి చెందిన ఆవుల బసిరెడ్డి భక్తుల కోసం వాహన సదుపాయం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పుష్పగిరి తీర్థ ధర్మక్షేత్ర పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## బస్సు యాత్రను విజయవంతం చేయాలి

### - సంక్షేమ పాలనే శ్రీరామ రక్ష



వేంపల్లె, మేజర్‌న్యూస్:ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ఈనెల 27న ప్రారంభం కానున్న మేమంతా సిద్ధం బస్సు యాత్రను విజయవంతం చేయాలని జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్. లక్ష్మి గాయిత్రీ లు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వైఎస్ఆర్సీపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో వారు సమావేశం నిర్వహించారు. వారు మాట్లా డుతూ బస్సు యాత్ర వీరన్నగట్టుపల్లి క్రాస్, వేంపల్లెలోని వైఎస్ఆర్ సర్కిల్, హనుమాన్ జంక్షన్ మీదుగా కొనసాగుతుందన్నారు. ఎక్కడ ప్రాంతాల వారు అక్కడే ఉండాలని సూచించారు. అలాగే మధ్యాహ్నం కడప-పులివెందుల బైపాస్ రోడ్డులో జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు పొలంలో భోజనాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి కార్యకర్త బస్సు యాత్రలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామికి ప్రాకార రథోత్సవం



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు పట్టణంలోని నారా పురం వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు సోమవారం పౌర్ణమి సందర్భంగావెంకటేశ్వర స్వామి వారికి ఘనంగా ప్రాకార రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా టిటిడి, శ్రీవారి సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతి నెల వచ్చు పౌర్ణమి రోజు శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను టేకు రథముపై ఆసీనులు గావించి గర్భగుడి చుట్టూ ప్రదక్షణమహోత్సవము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఆనంద ఉత్సవంలో గడిపారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో టిటిడి ఇన్స్పెక్టర్ మోహన్ , అర్చకులు రాజేష్ స్వామి, శ్రీవారి సేవ సమితి అధ్యక్షులు సుధాకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణుడు, కోశాధికారి గుర్రం శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఆదమరిస్తే అంతే సంగతులు..!

### గుంతలు తీశారు- పూడ్చడం మరిచారు

### చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఆర్అండ్‌బి అధికారులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలో నాలుగు రోడ్ల విస్తరణ పనులలో భాగంగా మైదుకూరు రోడ్డులో ప్రస్తుతం ఉన్న తారు రోడ్డుకు ఇరువైపులా గుంతలు తీశారు. ఈ గుంతలు తీసిన చోట అక్కడక్కడ కంకర వేసి పూడ్చారు. కానీ కొన్నిచోట్ల అలాగే వదిలి పెట్టేశారు. తహసిల్దార్ కార్యాలయం, మండల అభివృద్ధి కార్యాలయం, అగ్రికల్చర్ కార్యాలయం, హెచ్ పి పెట్రోల్ బంక్, విద్యుత్ సబ్ స్టేషన్ మొదలైన ప్రధాన కార్యాలయాల వెలుపల మైదుకూరు రోడ్డులో ఇరువైపులా తీసిన గుంతలను పూడ్చడం కాంట్రాక్టర్లు మరిచారు. ఈ గుంతలు కొన్ని నెలలుగా అలాగే దర్శనమిస్తున్నాయి. చాలా రోజులు అవడం వలన ఈ గుంతలలో కంపచెట్లు మరియు ఇతర చిన్నచిన్న చెట్లు పెరిగాయి. కడప నుండి విజయవాడకు ఈ రోడ్డు మార్గాన వందలాది వాహనాల రాకపోకలు జరుగుతూ ఉంటాయి. రాత్రి వేళల్లో వాహనదారులకు ఈ గుంతలు మరి దగ్గరికి వస్తే గాని కనిపించవు. పొరపాటున వాహనదారులు రోడ్డు దిగితే పెద్ద ప్రమాదమే జరగడం ఖాయమంటున్నారు అక్కడి స్థానికులు. ఇప్పటికైనా కాంట్రాక్టర్లు మరియు సంబంధిత అధికారులు ప్రమాదాలు జరగకముందే స్పందించి గుంతలను పూడ్చాలని స్థానికులు వేడుకుంటున్నారు.

## వెలుగు సంస్థలో హోలీ సంబరాలు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : పట్టణంలోని,అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో సోమవారం హోలీ పండుగ సంబరాలు చిన్నారులు, వృద్ధులు ఎంతో ఉత్సాహంగా కేరింతల నడుమ జరుపుకున్నారు. వెలుగు ప్రాంగణమంతా రంగులతో హోలీ పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా వెలుగు సిబ్బంది,చిన్నారులు, వృద్ధులు అందరూ రంగులు చల్లుకుంటూ, మిఠాయిలు ఒకరికొకరు తినిపించుకొంటూ ఆనందంగా హోలీ పండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మీ హోలీ పండుగ విశిష్టతను పంచుకుంటూ,హోలీ అంటే రంగులని,రంగులు అంటే గుణాలని,మనం ఒకరికొకరు రంగులు చల్లుకోవడం అంటే ఒక్కొక్కరిలోని మంచి గుణాలని మనం స్వీకరించడం మరియు వ్యాపింపజేయడమని, మిఠాయిలు మధురతకు గుర్తు అని చాల చక్కగా అందరికి వివరించారు. ఇలా హోలీ పండుగను ఎంతో ఆనందంగా,అర్ధవంతంగా జరుపుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మీ,ప్రిన్సిపాల్ లీనా కుమారి, చిన్నారులు వృద్ధులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## త్యాగానికి, సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్ విందు

### డిప్యూటీ సిఎం ఎస్.బి. అంజాద్ భాష



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: రంజాన్ పవిత్ర మాసం లో ఇఫ్తార్ విందు హిందూ ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని, త్యాగానికి సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని ఉపముఖ్యమంత్రి, యస్.బి.అంజాద్ భాష పేర్కొన్నారు. నగరంలోని 2వ డివిజన్ తిలక్‌నగర్‌లోని రహమతుల్లా మస్జిద్ నందు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, యస్.బి.అంజాద్ భాష మాట్లాడుతూ 30 రోజులపాటు ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తారన్నారు. రహమతుల్లా మస్జిద్ వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు.సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే ఈదుల్ ఫితర్(రంజాన్) ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రతి ఒక్కరూ పవిత్ర రంజాన్ మాసంలో రంజాన్ పవిత్రతను గుర్తించి అల్లా అనుసరించిన మార్గంలో నడ వాలన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా కడప జిల్లా ప్రజలందరికీ ఉపముఖ్యమంత్రి పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్పి.అహ్మద్ బాషా, 2వ డివిజన్ కార్పొరేటర్ సుబ్బారెడ్డి, మహమ్మద్ షఫీ,నాయకులు తోట కృష్ణ రామ్మోహన్ రెడ్డి రమేష్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, కోలా కొండయ్య, రామకృష్ణ, తిలక్ నగర్ మోహన్ గౌస్ పీర్, మౌలా, నూరుల్లా, దౌలా మహబూబ్ బాషా, సజ్జాద్ తదితరులు పాల్గొన్నారు.

## మార్పూరి సుధాకర్ నాయుడుని కలిసిన షాజహాన్ బాషా



మదనపల్లె, మేజర్‌న్యూస్: త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా మదనపల్లి నియోజకవర్గం టిడిపి-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థి మహమ్మద్ షాజహాన్ బాషా ముందుకు సాగుతున్నారు.ఒకవైపు ప్రజలతో మమేకమవుతూ మరోవైపు ప్రముఖ నాయకులను కలుస్తూ బిజీబిజీగా గడుపుతున్నారు.ఇందులో భాగంగా సోమవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్పూరి సుధాకర్ నాయుడుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ముందుగా షాజహాన్ బాషాకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మార్పూరి సుధాకర్ నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి పార్టీల అభ్యర్థిగా షాజహాన్ బాషాను నియమించడం శుభపరిణామమన్నారు.గత 15 సంవత్సరాలుగా నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరలేదని,దీంతో నాయకులు, కార్యకర్తలు ఎలాగైనా పార్టీని గెలిపించాలనే కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. షాజహాన్ బాషాను అఖండ మెజారిటీతో గెలిపించేందుకు సమాయత్తమయ్యారన్నారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని,మరోసారి ఆయనకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గం రూపురేఖలు మారుస్తారన్నారు.అనంతరం సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నారాయణ,రఫీ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి షాజహాన్ బాషా సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,నాదెళ్ల విద్యాసాగర్,ఎస్.ఏ.మస్తాన్,పఠాన్ ఖాదర్ ఖాన్,యాలగిరి దొరస్వామి నాయుడు,పూల మురళి,దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విపశ్యన ధ్యాన కేంద్రాన్ని సందర్శించిన వైయస్ సునీత



పులివెందుల టౌన్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని న్యాక్ బిల్డింగ్ ఎదురుగా 20 ఎకరాల సువిశాలమైన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విపశ్యన ధ్యాన కేంద్రాన్ని ఆదివారం డాక్టర్ వైయస్ సునీత రాజశేఖర్ రెడ్డి దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విపశ్యన అంటే శ్వాసపై ధ్యాస ఉంచడం అని అందువల్ల మన మనస్సు పై ఏకాగ్రత పెరిగి రోజువారి దైనందిన జీవితంలో ఎదురైౖ ఆటుపోట్లను సమర్థవంతంగా ఎదుర్కొని ఒక మంచి మార్గంలో పయనించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ముఖ్యంగా చాలామంది ధ్యానం అంటే ముసలి వారు చేసేదని అపోహపడుతుంటారని అన్నారు. ధ్యానం అనేది ఏ ఒక్క కులానికి మతానికి వయస్సు కు సంబంధించినది కాదని ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడం వల్ల మనస్సు ను ప్రశాంతంగా ఉంచుకోవచ్చని అన్నారు. ముఖ్యంగా పిల్లలు చాలా ఒత్తిడికి గురవుతున్నారని అందువల్ల అనారోగ్యానికి గురవుతూ చదువు మీద ఏకాగ్రత కోల్పోతున్నారని అటువంటి వారు విపశ్యన లో చేరి ఒత్తిడిని జయించవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఈ కోర్స్ పది రోజుల వరకు ఉంటుందని ఎటువంటి ఫీజు ఉండదని వచ్చిన వారికి వసతి భోజనం ఉచితంగా ఇక్కడే ఏర్పాటు చేస్తారని తెలిపారు. ధ్యాన కేంద్రంలో చేరేందుకు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.ధమ్మ. ఓఆర్జీ అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## బీసీలను బలిగొన్న వైసిపి భూ బకాసురులు! బీ.సీ. నేతలు

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరంలో వెనుకబడిన చేనేత కుటుంబానికి చెందిన పాలా సుబ్బారావుకి చెందిన మూడెకరాల భూమిని స్థానిక వైసిపి నాయకులు లాక్కోవడంతో ఆ కుటుంబం మొత్తం ఆత్మహత్యకు పాల్పడడం, జగన్ రెడ్డి పాలనలో ప్రజల ధన, మాన, ప్రాణాలకు ముఖ్యంగా వెనుకబడిన బీసీలకు రక్షణ లేకుండా పోయింది. లాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకున్న జగన్ రెడ్డి, ఆయన అనుచరులు ప్రస్తుతం ప్రజల స్థిరాస్తులపై పడి భూ హక్కు చట్టం పేరుతో పేద చేనేత కార్మికుడి భూమి లాక్కొని, వారి కుటుంబం మరణానికి కారకులవ్వడం యిది ఖచ్చితంగా ప్రభుత్వ హత్యలుగానే భావిస్తూ, వారిచిత్రపటాలకు పూలతో నివాళులు అర్పించి, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్, కడప పార్లమెంటరీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సుబ్బరాజు, కడప పార్లమెంటరీ తెలుగు వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, తెలుగుయువత నాయకులు ఆర్.మహేష్ బాబు, బిసి సమాఖ్య కార్యదర్శి గిద్దలూరు మల్లికార్జున, కల్లూరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రసీదు లేని నగదు రూ.1.20 లక్షలు సీజ్

### మదనపల్లి రూరల్ సర్కిల్ సీఐ సద్గురుడు వెల్లడి



కురబలకోట, మేజర్ న్యూస్: ఎన్నికలు సమీపిస్తున్న వేళ పోలీస్ శాఖ తనిఖీలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా అంగళ్లలో పోలీసులు వాహనాల తనఖీ నిర్వహించి నగదును సీజ్ చేశారు.ఇందుకు సంబంధించి మదనపల్లి రూరల్ సర్కిల్ సీఐ సద్గురుడు తెలిపిన వివరాలు.అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,అంగళ్లు నందు సోమవారం ఎన్నికల నిబంధనల దృష్ట్యా తమ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేపట్టినట్లు తెలిపారు.ఈ క్రమంలో బెంగళూరు నుంచి కడప వైపు వెళుతున్న ఓ కారులో రూ. 1,20,000 పట్టుబడిందన్నారు. నగదుకు ఎలాంటి రసీదులు లేకపోవడంతో సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎక్కువ మొత్తంలో నగదు తీసుకెళ్లరాదన్నారు.ఒకవేళ నగదును తీసుకువెళ్లాల్సి ఉంటే తప్పనిసరిగా రసీదు కలిగి ఉండాలన్నారు.

# జాతీయస్థాయిలో ఉత్తమ గురుదేవోభవ అవార్డును అందుకున్న మల్లేశ్వర్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : గుంటూరులోని పెన్షనర్స్ భవన్‌లో సోమవారం నిర్వహించిన అమరావతి జాతీయస్థాయి ఒలంపియాడ్ ఐదవ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఆల్ ఇండియా హ్యాండ్ రైటింగ్ ట్రైనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీ డైరెక్టర్ మల్లేశ్వర రెడ్డి జాతీయస్థాయి ఉత్తమ గురుదేవోభవ అవార్డ్ అందుకున్నారు. ప్రకృతి వనం ఫౌండర్ ఎం.సి.వి.ప్రసాద్, రిటైర్డ్ డిఐజి ఏయస్ ఖాన్, గైనకాలజిస్ట్ డాక్టర్ షామా సుల్తానా, అమరావతి ఒలంపియాడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు లక్ష్మణరావుల చేతుల మీదుగా అవార్డును, మెమొంటోను అందుకున్నారు. అలాగే అవార్డు గ్రహీత మల్లేశ్వర రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మల్లేశ్వరరెడ్డి మాట్లాడుతూ అనేక ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు విద్యలో అందమైన చేతిరాతపై శిక్షణ ఇచ్చి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించేందుకు, వారి ఉజ్వల భవిష్యత్ కు ఎంతో కృషి చేస్తున్నానని తెలియజేశారు. ఈయన జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చి పోటీ పరీక్షల్లో గెలుపొందేటట్లు కృషి చేస్తున్నట్లు తెలియజేశారు.ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అనేకమంది విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు



పెనగలూరు, మేజర్‌న్యూస్: పెనగలూరు మండలం వ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. హోలీ పండుగ పర్వదిన సందర్భంగా కంబాల కుంట గ్రామంలోని యువతీ యువకులు పిల్లలు పెద్దలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందో త్సవాల మధ్య హోలీ సంబరాలు ఉత్సాహంగా నిర్వహించుకున్నారు.అనంతరం కార్యక్రమం లో గ్రామంలోని యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# అర్చకుని కళ్యాణ మహోత్సవానికి ఆర్థిక సహాయం



సిద్ధవటం, మేజర్‌న్యూస్: సిద్ధవటం పెన్నా నది ఒడ్డున వెలసిన సిద్ధవటేశ్వర శివాలయంలో అర్చకునిగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ కు రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ ఆధ్వర్యంలో మండల మైనార్టీ నేత షేక్ మహబూబ్ బాషా (బాబి) జనసేన పార్టీ అధ్యక్షులు రాజేష్, విజయ్ పసుపులేటి కళ్యాణ్ కళ్యాణ మహోత్సవానికి జనసేన పార్టీ నాయకులు కృష్ణ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు. ఆలయ అర్చకులు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు పేద బలహీన వర్గాలకు శుభ కార్యక్రమమునకు ఆర్థికంగా సహాయపడుతున్న జనసేన పార్టీ నాయకులు కృష్ణ ఎంతో ఉన్నతమైన స్థానానికి వెళ్లాలని శివపార్వతుల కటాక్షం ఎల్లవేళలా ఉండాలని అర్చకులు ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.

# ఘనంగా ఆదిభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట



గాలివీడు, మేజర్‌న్యూస్ : మండలంలోని పందికుంట పంచాయితీ దేవరపల్లిలో సోమవారం ఆది భైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంను కానాల ఇలు కాపులు ,ఆలయ కార్యక్రమ నిర్వాహకులు,గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. దేవరపల్లిలో ఇటీవల ఆదిభైరవేశ్వర స్వామి ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. 23వ తేదీ న గణపతి పూజ, దీపారాధన, దీక్ష సంగ్రహణం కలశ స్థాపన, యోగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్టాపన, పూర్వక దీక్ష హెూమం, 24వ తేదీన ప్రాతకాల పూజలు, వేద పారాయణం ,మంత్రమూల మూర్తులకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, విశేష ఆది భైరవ హెూమం, రుద్రహెూమం, విగ్రహాలకు మహాస్నానంలు నిర్వహించారు, సోమవారం విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట అలంకారం, జ్వాలా దర్శనం, వంటి కార్యక్రమాలను వేద పండితులచే వైభవంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట రోజున భక్తాదులకు ఆలయ నిర్వాహకులు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కానాల ఇలుకాపులు, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి వేడుకలు



పుల్లంపేట, మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేటలోని అయ్యప్ప స్వామి సేవా బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలలో భాగముగా మెయిన్ బజార్‌లో ఉన్న శ్రీ సాయిబాబా దేవస్థానం నందు వినాయక స్వామి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి లకు పంచామృత అభిషేకములు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాలము 6 గంటల నుండి స్వామివారి గ్రామ ఉత్సవమును వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో వేలూరు నరసింహ కుమార్, ఓబులవారి పల్లి గురుస్వామి సుబ్బారెడ్డి, తోట రేవంత్, నందలూరు సుదర్శన్ రెడ్డి నారాయణ, పిఎస్ మనీ, శివారెడ్డి, తదితర అయ్యప్ప బృందం ఆధ్వర్యంలో వైభవంగా జరిగినది.

# ద్విచక్ర వాహనం చోరీ

ముద్దనూరు మేజర్‌న్యూస్ : మండలం లోని రైల్వే స్టేషన్ వద్ద ద్విచక్ర వాహనం చోరికి గురి అయినది, వివరాల్లోకి వెళితే నాగలకట్ట వీధి, జమ్మలమడుగు టౌన్‌కి చెందిన శ్రీకాంత్ అనే అతను ముద్దనూరు రైల్వే డిపార్ట్మెంట్లో పనిచేస్తూ ఈ నెల 22 వ తేదీ ఉదయం తన మోటార్ సైకిల్ ఎపి 04 ఎవి 1800 ముద్దనూరు రైల్వే స్టేషన్ దగ్గర పార్క్ చేసి తన విధులకు హాజరయ్యి తిరిగి రాత్రి వచ్చి చూసుకోనగ తన మోటార్ సైకిల్ కనిపించలేదని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఐ దస్తగిరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం మార్కాపురం మరియు హరిజనవాడలో సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు. సీతారామిరెడ్డిమున్ రెడ్డి. ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, పరశురాం సుబ్బరాయుడు కృష్ణారెడ్డి, లక్కినేని ఓబయ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలను పరిష్కరిస్తామని మాజీ ముఖ్యమంత్రి హామీ

టిడిపి అధినేత చంద్రబాబును కలిసిన ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ ప్రతినిధులు



మదనపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు సుబ్బరాయన్,రాష్ట్ర సెక్రటరీ జనరల్ పెద్దన్న గౌడ్,అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మునిగోపాల కృష్ణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు వరదరాజులు విజయవాడలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ అజెండాను, డిమాండ్లను తెలిపారు. పెన్షనర్లకు ప్రతి నెల 1వ తేది పెన్షన్ ఇవ్వాలని,క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ 10 శాతం పెంచాలని, డీఆర్ అరియర్స్ చెల్లించాలని, మదనపల్లెను జిల్లా కేంద్రము చేస్తామన్న ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాకి ధన్యవాదములు తెలియజేశారు. ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ సమస్యలను పరిష్కరిస్తామని మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, ఇందుకు ఆయనకు ధన్యవాదములు తెలియజేశామన్నారు.

# 28 నుండి ఉచిత పాలిసెట్ కోచింగ్



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాలిసెట్ 2024కు మార్చి 28 నుండి ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు జెవివి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డా. శివారెడ్డి, సునీత తెలిపారు. స్థానిక జెవివి కార్యాలయంలో ఉచిత కోచింగ్‌కు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పూర్తయిన విద్యార్థులకు పాలిసెట్ కోచింగ్ నందిని క్లాత్ మార్కెట్లో గల జెవివి ఆఫీస్ నందు ఉదయం 8 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం. వరకు, సాయంత్రం 4 గం.ల నుండి 8 గం. ల వరకు ఉంటుందని కోచింగ్ తీసుకోదలచిన వారు 9398722704 ఫోన్ నంబర్‌కు కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో జెవివి నాయకులు గోపినాథరెడ్డి, రాజశేఖర్, రాజేష్, సురేష్, మాబు వల్లి, మురళి గుప్త, రవి శంకర్, ఉషారాణి, ప్రియాంక, కిరణ్, ప్రకాష్, హేమలత, కళ్యాణి, చంద్ర, మౌనిక, అక్షయ పాల్గొన్నారు.

# రైతు విభాగం కార్యదర్శిగా మస్తాన్ రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్‌సిపి జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా వేంపల్లె మండలం, పాములూరు గ్రామానికి చెందిన మస్తాన్ రెడ్డి నియమితులయ్యారు. సోమవారం కమలాపురంలోని పార్టీ కార్యాలయంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సురేష్ బాబు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్ రెడ్డిలు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్.శ్రీనివాసులుకు ధన్యవాదాలు తెలిపారు.

# సుబ్బారావు కుటుంబానికి అండగా టీడీపీ

## వైసీపీ ప్రభుత్వ అరాచకాలతోనే ఈ దారుణం - ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే
## చేనేత కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి రాష్ట్ర కమిటీ - ఫోన్లో పరామర్శించిన నారా లోకేష్

ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్: బీసీలకు అండగా నిలిచేది టిడిపి పార్టీయే అని, మాధవరంలో జరిగిన చేనేత కుటుంబం ఆత్మహత్య మనసును కలిచివేసిందనీ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సుబ్బారావు కుటుంబాన్ని టిడిపి నిజనిర్ధారణ రాష్ట్ర కమిటీ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపీ ప్రభుత్వ అరాచకాలతో చేనేత కుటుంబం ఆత్మహత్య చేసుకుందని,ముమ్మాటికీ ఇది ప్రభుత్వ హత్యే అని,సుబ్బారావు కుటుంబానికి చెందిన ఆస్తిని రికార్డులు తారుమారు చేసిన అధికారులకు అండగా నిలిచింది ఎవరని, పాలా చలపతి రావు ఆస్తిని శ్రావణి పేరుతో ఆన్‌లైన్ ఎలా ఎక్కించారనీ, రెవెన్యూ అధికారులు దగా చేయడానికి వైసీపీ నేతలే ఆగడాలే కారణమని, జగన్ బలహీన వర్గాలపై వైసీపీ నాయకులు ప్రతాపం చూపిస్తున్నారనీ, ప్రొద్దుటూరు లో నందం సుబ్బయ్య హత్య చేయించినది కూడా వైసిపి నాయకులే అని, ఆస్తుల కోసం అక్రమాలు చేయడం తగదనీ, ఆత్మహత్య చేసుకున్న కుటుంబంలో అమ్మాయికి అండగా ఉండాలని చంద్రబాబు, లోకేష్‌లు చెప్పారనీ, ఎక్స్‌గ్రేషియా కింద చనిపోయిన కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలని నిర్ణయించామని, చేనేతలు చాలా ఇబ్బందులు పడుతున్నారనీ వారు తెలియజేశారు. మేనిఫెస్టోలో కూడా 55 ఏళ్ల చేనేతలకు 4 వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని, అసలు ఇలా సామాన్య కుటుంబాలను వేధిస్తూ వారి మరణాలకు కారణమైన వైసీపీ నాయకులకు రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని, టిడిపి అధికారంలోకి రావాలని ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షిస్తా



మని, ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీలకు అండగా టిడిపి ఎల్లప్పుడు నిలబడుతుందని ఆయన తెలియజేశారు. అనంతరం సుబ్బారావు కుమార్తె లక్ష్మీ ప్రసన్న ను తెలుగుదేశం యువ నేత నారా లోకేష్ ఫోన్ లో పరామర్శించి చదువు పూర్తయి ఉద్యోగం వచ్చేదాకా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే నారా చంద్రబాబు నాయుడు చేనేతలకు అండగా ఉంటామని, టిడిపి అనే కుటుంబం లక్ష్మీ ప్రసన్నకు అండగా ఉంటుందని ఫోన్‌లో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు, ఎంపీ సంజీవ్ కుమార్, రాష్ట్ర తొగట కన్వీనర్ మడక చక్రధర్, టిడిపి రాజంపేట ఇన్‌చార్జ్ బత్యాల చెంగల్ రాయుడు, గోవర్ధన్ రెడ్డి, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా మంచి నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి

### మున్సిపల్ కమీషనర్ వాసు బాబు



రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్ : రాయచోటి మున్సిపాలిటీ నీటి సరఫరా వెలిగిళ్ళు స్కీమ్ ఇంటెక్ వెల్, ఎగువ గొట్టివీడు మంచినీటి శుద్ధి కేంద్రాన్ని కమీషనర్ వాసు బాబు పరిశీలించారు. వెలిగిళ్ళు ఇంటెక్ వెల్ నందు మోటర్ల పనితీరు అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్‌లు పరిశీలించారు. గొట్టివీడు నీటిశుద్ధి కేంద్రంలో నీటి శుద్ధి పై ఆరా తీశారు. క్లోరిన్, ఆలమ్ వంటి నీటి శుద్ధి పదార్థాలు సరైన మోతాదులో వాడాలని సిబ్బందికి సూచించారు. వేసవి దృష్ట్యా ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం కలగ కుండా పక్కా ప్రణాళిక చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ప్రజలకు అందించే నీటి శుద్ధి ప్రక్రియలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. ఈయన వెంట మున్సిపల్ ఏ.ఈ. కృష్ణారెడ్డి, మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, వెలిగిళ్ళు వాటర్ స్కీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ పరి పాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యం

### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్రం ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి విమర్శించారు. సోమవారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వరద మాట్లాడుతూ జిల్లా వాసి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించలేని దుస్థితి అన్నారు. ఉక్కు పరిశ్రమ లేదన్నారు. ప్రొద్దుటూరులో రూ.520కోట్లతో గతంలో శిలాఫలకాలు వేశారని, ఆయా పనులు శిలాఫలకాలకు పరిమితం అయిందన్నారు. కనీసం 10కోట్ల రూపాయల పనులు చేసిన పాపాన పోలేదన్నారు. ఎస్సీ, ఎస్టీల భూములకు రక్షణ లేదన్నారు. ఒంటిమిట్టలో భూములు అక్రమించుకుంటే కుటుంబం మొత్తం చనిపోయారని, ఈ ఘటన జిల్లా వాసులను కలవరపెట్టిందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, గురివి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆనం రఘురామిరెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, తలారి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# బస్సు యాత్రకు పటిష్ట బందోబస్తు :ఎస్పీ



వేంపల్లె, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్న బస్సు యాత్రకు సంబంధించి పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ సిద్ధార్థ్ కౌసల్ ఆదేశించారు. సోమవారం ఇడుపులపాయలోని ఆయా ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మార్చి 27న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇడుపులపాయ చేరుకుంటారన్నారు. అందుకు సంబంధించి ఎలాంటి ఆటంకాలు జరగకుండా ప్రత్యేక బద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డిఎస్పీ వినోద్ కుమార్, సిఐలు గోవింద్ రెడ్డి, చాంద్ బాషా, ఎస్సైలు రంగరావు, ప్రవీణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి

### యువనాయకులు ఆదిత్య రెడ్డి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలోని బద్వేల్ నియోజకవర్గ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ గెలుపు కోసం రాబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా డాక్టర్ దాసరి సుధ, ఎంపీగా వైయస్ అవినాష్ రెడ్డి లను గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు చెప్పిన హామీల కంటే ఎన్నో సంక్షేమ పథకాలను అందించారన్నారు. అలాగే విద్య, వైద్యం ప్రతి ఒక్కరికి అవసరమని వాటి కొరకు ఎక్కువ నిధులు కేటాయించారన్నారు. ప్రజలకు ఏఇబ్బంది కలగకుండా సంక్షేమ పథకాలన్నీ ప్రజల ఇంటి వద్దకే చేర్చే దిశగా సచివాలయ, వాలంటరీ వ్యవస్థల ద్వారా చేరే విధంగా రూపకల్పన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణ రెడ్డి, వైస్ ఎంపీపీ సి. భాష, ఉప సర్పంచ్ రాళ్లపల్లి రవి, రాళ్లపల్లి నరసింహులు, కో ఆప్షన్ నెంబర్ అల్లా, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ భాష, హబీబ్, కొప్పురపు నారాయణ, జిల్లా విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, ఎంపిటిసిలు, వార్డు నెంబర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల చూపు కాంగ్రెస్ వైపు

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: మైనారిటీల చూపు కాంగ్రెస్ వైపు ఉందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో మహబూబ్ బాషా పెండ్లిమర్రి మండల అధ్యక్షుడిగా, మదార్ బాషా వేంపల్లె మండలం మైనారిటీ సెల్ ఛైర్మన్‌గా తులసిరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. బిజెపి ప్రభుత్వం మైనారిటీలకు వ్యతిరేకంగా పౌరసత్వ సవరణ చట్టం మొదలుకొని అనేక విధానపరమైన నిర్ణయాలు తీసుకుందని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. అలాంటి బిజెపి పొత్తు కోసం ప్రాంతీయ పార్టీలైన టిడిపి, జనసేన, వైకాపాలు ప్రాకులాడడం సిగ్గు చేటు అన్నారు. విద్యా, ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు మైనారిటీల కోసం 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. దీని ద్వారా వేల మంది ముస్లిం యువతి, యువకులు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొందారన్నారు. ఎస్సీ, ఎస్టీ లకు సమానంగా ముస్లిం మైనారిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. రాజకీయ, సాంఘిక, ఆర్థిక సాధికారత కోసం కాంగ్రెస్ ఎంతో చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, ధృవ కుమార్ రెడ్డి, నరసింహరెడ్డి, అమర్, ఉత్తన్న, బద్రీ, వేమయ్య, రవి, గంగిరెడ్డి, వెంకటేష్, శివ, తిరుపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న

సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కడప, కోటిరెడ్డి సర్కిల్, కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, అగ్రికల్చర్, కడప క్రైం, దువ్వూరు, ప్రొద్దుటూరు అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, చాపాడు, మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు టౌన్, పులివెందుల, సింహాద్రిపురం, తొండూరు, లింగాల, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె.

అన్నమయ్య జిల్లా - తంబళ్ళపల్లి - పిటిఎం,

సంప్రదించాల్సిన నెంబర్లు : 9177345622, 8897594213, 9491490468

# అభ్యుదయకవి వైసివి రెడ్డి

## ఆచార్య టి. రామప్రసాద రెడ్డి



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: విజ్ఞానదాయక, చురుకైన కవితలు, కథలు, కాలమ్స్ రాసిన గట్టిగింజ ల్లాంటి అభ్యుదయకవి వైసివి రెడ్డి అని సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాదరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వైవీయూ ఆధ్వర్యం లోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం వైసివిరెడ్డి 99వ జయంతిని నిర్వహించింది ఈ సందర్భంగా సంచాలకులు ఆచార్య టి.రామప్రసాదరెడ్డి మాట్లాడుతూ వైసివిరెడ్డిగా ప్రసిద్ధులైన యమ్మనూరు చిన్న వెంకటరెడ్డి సమగ్ర సాహిత్యం నేటి యువతకు స్ఫూర్తి దాయకమని అన్నారు. ఆయన ప్రసిద్ధకవి కొడవలూరు రామచంద్రరాజు వద్ద మొదట సంప్రదాయ సాహిత్యంపై పట్టు సంపాదించారని పద్యాన్ని కూడా ఎంతో ఒడుపుతో నడిపిం చేవారని అన్నారు. ఆ సాహి త్యపు ఒరవడిని ఆధునిక కాలానికి అనుగుణంగా నవ్య, అభ్యుదయ కవిత్వాల్లో చొప్పించారని అన్నారు. వైసివిరెడ్డి పారిజాతం, మేనక, రంభ వంటి కావ్యాల్ని, కడపజిల్లా రైతుల, కూలీల జీవితాన్ని చిత్రిస్తూ గట్టిగింజలు అనే కథాసంపుటాన్ని రచించారని చెప్పారు సహాయ పరిశోధకులు డా చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ 'సంస్వ తీపుత్ర' డా॥ పుట్టపర్తి నారాయ ణాచార్యులు అంతటివాడు ప్రశంసించాడంటే వైసివి కవితా పాండిత్యాలు ఎంత గొప్పవో అర్థం చేసుకోవచ్చని అన్నారు. పుట్టపర్తి తిరువాన్కూరులో మలయాళ భాషా నిఘంటు నిర్మాణంలో ఉన్నప్పుడు అక్కడ ఉండే కుంజన్‌పిళ్ళై అనే సాహితీవేత్తకు వైసివి గొప్పతనాన్ని చెప్పగా, ఆయన వైసివిని ప్రశంసిస్తూ ఆంగ్లంలో ఉత్తరం రాశారని అన్నారు. ఆయన మొదటి పద్యం గుత్తిలో విద్యార్థిగా ఉన్నప్పుడు రచించారని, కొన్ని అష్టావధానాలు చేసి మానివేశా రన్నారు. మద్రాసులో చదువు తున్నప్పుడే దాశరథి, సినారె వంటివారితో గట్టి పరిచయా లేర్పడ్డాయన్నారు. కొత్తపల్లె రామాంజనేయులు మాట్లాడుతూ వైసివి రచించిన కడుపుమంట అనే కవితా ఖండిక ద్వారా ఆయన రచనా ప్రతిభను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథపాలకులు జి.హరిభూషణ రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, పాఠకులు రామ్ మదన్, ఆంజనేయులు, మహేష్, గంగాధర్, అశోక్‌రాజు, శ్రీరాములు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ మోడీ, చంద్రబాబు తోనే సాధ్యం

## చంద్రబాబును కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



రాజంపేట మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ జరిగితే మాదిగలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని, ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఎస్సీ వర్గీకరణ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తన అభిప్రాయాన్ని చంద్రబాబుకు తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ ఆధ్వర్యంలో రాజంపేట ఎమ్మార్పీఎస్ డెలికేట్ నాయకులు ఆదివారం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబును కలిసిన ఎంఎస్పి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మందా శివయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన చంద్రబాబుకు, బీజేపీ, టీడీపీ, జనసేన కూటమికి ఎం ఆర్ పి ఎస్ తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఆది నుంచి తెలుగు దేశం పార్టీకి, మాదిగ సామాజిక వర్గానికి విడదీయారని బంధం ఉందని, కూటమి అధికారంలోకి వస్తే మాదిగలకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, రాజకీయ రంగాలలో సముచిత స్థానం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని, ఇందుకు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే, ఈ నెల 30 వ తేదీన గుంటూరులో జరగబోవు ఎం ఆర్ పి ఎస్ యువజన మహా సభకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు, మాదిగ సోదరులు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# నోబుల్ శంకర్ రెడ్డి ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్‌లో ఈ ప్రెస్స్ టూర్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యదర్శి ప్రభాకర్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వీరశేఖర్ దళిత సీనియర్ నాయకులు బండి జకరయ్య పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నాయకులు కేశవ ఎమ్మార్పీఎస్ నాయకులు శిఖామణి మాల మహానాడు నాయకులు మీసాల రవి .వారు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో 941 సర్వే నెంబర్లు ఇల్లు లేని నిరుపేదలైన వికలాంగులు చెవిటి వారు గుడ్డివారు కుంటివారు బద్వేల్ రెవెన్యూ ఆఫీసులు చుట్టూ సచివాలయాలు చుట్టూ ఆర్డీఓ ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి అప్లికేషన్ పెట్టి వేసారి పోయి బద్వేల్ పట్టణంలో టిడ్కో ఇళ్లకు కేటాయించిన స్థలంలో ఈనెల 15వ తారీఖున స్వతంత్రంగా గుడిసెలు వేసుకోవడం జరిగినది అయితే ఆ గుడిసెలకు ఎదురుగా ఉన్నటువంటి విద్యాసంస్థ అధినేత నోబుల్ శంకర్ రెడ్డి అనే వ్యక్తి అధికార పార్టీ ప్రతినిధిగా ఉంటూ అధికార పార్టీ అండదండలతో అధికారులకు డబ్బులు ఎరగా వేసి మునిసిపల్ అధికారులు రెవిన్యూ అధికారులు మరియు పోలీస్ అధికారులు వందల సంఖ్యలో అక్కడికి వచ్చి గత వారం రోజులుగా వికలాంగులు నిర్మించుకున్న గుడిసెలపై అర్ధరాత్రి సమయంలో వికలాంగులని కనికరం లేకుండా విలువైన వస్తువులు ఉన్నప్పటికీ వంట సామాగ్రి మంచాలు సైతం ధ్వంసం చేయడం సిగ్గుచేటని వారు ప్రశ్నిం చారు మరియు అంతేకాకుండా నోబుల్ శంకర్ రెడ్డి అనే వ్యక్తి నా ఇంటి ముందు లేబర్స్ మరియు ఎస్సీ ఎస్టీలు ఉండకూడదు అందుకు ఎంత ఖర్చైనా సరే నేనే భరా ఇస్తానంటూ వికలాంగులపై కక్ష సాధింపు చర్యతో అధికారులతో చేతులు కలిపి వికలాంగుల గుడిసెలు తొలగించడం హేయమైన చర్య అని వారు తీవ్రంగా ఖండించారు అంతేకాకుండా శంకర్ రెడ్డి అనే వ్యక్తి బద్వేలు పట్టణంలోని మడకవారిపల్లె గ్రామ పొలం సర్వేనెంబర్ 952 లో 49,50 ప్లాట్లలో నకిలీ పట్టాలు సృష్టించుకుని ప్యాలెస్ లాగా ఇల్లు కట్టుకుని మరియు ఆ ఇంటి వెనకనే అదే సర్వే నంబర్లలో 64,65,145, 147,148 ప్లాట్లలో ఆయన గెస్ట్ హౌస్ కట్టుకుని నిర్మించుకొని ఉన్నాడు ఈ ప్లాట్ లన్ని నకిలీ పట్టాల ద్వారానే పొందాడు మరియు 257,258,279 280,8 సెంట్ల ప్లాట్లను నకిలీ పట్టాల ద్వారానే ఆక్రమించుకున్నాడు ఇదేమని ఎవరైనా అడిగితే డబ్బుతో మ్యానేజ్ చేయడం అధికార పార్టీతో బెదిరించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యగా మారినది శంకర్ రెడ్డి కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారా లేక వాళ్ల బంధువుల్లో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారా అని వారు ప్రశ్నించారు అంతేకాకుండా గతంలో ఆయన నిర్మించుకున్న స్కూల్ స్థలంలో రెండు ఎకరాల 30 సెంట్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని కంచవేసుకుని స్కూల్ నిర్మాణాన్ని చేపట్టి పేద ప్రజల నుండి కోట్లాది రూపాయలు సొమ్మును వసూలు చేస్తున్నాడు గతంలో రేకుల షెడ్ లో నిర్మించుకున్నటువంటి స్కూలు ఈరోజు యూనివర్సిటీ లాగా మార్చాడంటే ఎన్జీవో ప్లాట్ లలో చేసిన నకిలీ పట్టాల సృష్టించి దాని ద్వారా అవినీతికి పాల్పడ్డాడని దీనికి నిదర్శనమని వారన్నారు. ఎన్జీవో ప్లాట్లలో బతకలేని నిరుపేదలు టీ స్టాల్ పెట్టుకొని బతుకుతుంటే ఓర్వలేని శంకర్ రెడ్డి అధికారుల చేత బెదిరించి ఆ అంగడిని తీసివేసి వారిని రోడ్డుపాలు చేసిన ఘనత శంకర్ రెడ్డి కే దక్కుతుంది ఈ కార్యక్రమంలో బద్వేలు సిపిఐ పట్టణ కార్యదర్శి పి.బాలు వికలాంగుల సంఘం గౌరవ అధ్యక్షులు వెంకటరమణ భూపోరాట కన్వీనర్ పి.వి రమణ సిపిఐ బద్వేలు రూరల్ కార్యదర్శి ఇమ్మానియేల్ యువజన నాయకులుఅనిల్,దినేష్ ,వికలాంగుల సంఘం నాయకులు కదిరుల్ల మౌలాలి మహిళా సంఘం ఏరియా కార్యదర్శి విజయమ్మ మహిళా కార్యాకర్తలు, సలోని, సూరమ్మ, కుమారి తదితర 50 మంది వికలాంగులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమరానికి శంఖం పూరించిన నిస్సార్ అహ్మద్

**- కాశీరావుపేట ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**- దేశాయ్ తిప్పారెడ్డి,నరేష్ కుమార్ రెడ్డితో కలిసి ప్రచారం షురూ**



మదనపల్లె, మేజర్‌న్యూస్ : త్వరలో జరుగబోవు ఎన్నికల సమరానికి మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి నిస్సార్ అహ్మద్ శంఖం పూరించారు.ప్రచారానికి చేసిన అతిరథ మహారథులు వైసిపి అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.సోమవారం మదనపల్లె మండలం, కాశీరావుపేట ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారానికి మదనపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ శ్రీకారం చుట్టారు.ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,ఎపి ఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లామ్, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఎ. కరీముల్లా, మున్సిపల్ చైర్‌పర్సన్ మనుజారెడ్డి, వైస్ ఛైర్మన్ జింకా వెంకటా చలపతి, ఎంపిపి రెడ్డెమ్మ వెలుగు చంద్ర, జడ్పీటీసీ ఉదయ్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,కౌన్సిలర్ ముబీనా సలీమ్,షేక్ షబానా, కొత్తవారిపల్లి సర్పంచ్ మహేష్ బాబు,మండల ప్రత్యేక ఆహ్వానితులు దండు కరుణాకర్ రెడ్డి,జేసిఎస్ కన్వీనర్లు అనంత మునిశేఖర్,బావాజాన్,వైసిపి యువ నాయకులు వలసపల్లి నాగరాజు రెడ్డి,తట్టి నాగరాజు రెడ్డి,సిద్దల వేమారెడ్డి, ఇర్ఫాన్,కొత్తపల్లి సచివాలయం కన్వీనర్ మహేష్ బాబు,కొత్తిండ్లు కన్వీనర్ హబీబ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామి నేరవేర్చి,ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని,రెండవసారి అధికారం ఇస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.కులమత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను ఆమలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి మదనపల్లె నియోజకవర్గం వైసిపి పార్టీ నాయకులు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు,మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, సింగల్ విండో అధ్యక్షులు,జడ్పీటీసీలు ఎంపీపీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు,పంచాయతీ వార్డు మెంబర్లు,జేసిఎస్ కన్వీనర్లు,వైసిపి పార్టీ అనుబంధ సంఘాలు, కన్వీనర్లు, గృహ సారథులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 27న పేరాల గుట్ట బహిరంగ వేలంపాట

గాలివీడు,మేజర్‌న్యూస్ : మండలంలోని గోరాన్ చెరువు గ్రామ పరిధిలో గల పేరాల గుట్ట వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సరోజమ్మ తెలిపారు. ఈసందర్భంగా సోమవారం పంచాయతీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటి డివిజనల్ పంచాయతీరాజ్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు మరియు గోరాన్ చెరువు పంచాయతీ సర్పంచ్ దీప్తి ఆదేశాల మేరకు 27 న గురువారం ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనే వ్యక్తులుకు వేలం పాట తేదీ 01 ఏప్రిల్ 2024 నుండి 31 మార్చి 2025 వ ఆర్థిక సంవత్సరం సదరు మార్కెట్లను వేలం వేయబడును మరియు పంచాయతీ రాజ్ చట్టం 1994 వేలం రూల్స్ ప్రకారం నిర్వహించబడునని తెలిపారు. వేలం పాటలో నిర్ణీత డిపాజిట్ పాల్గొనవచ్చని మరియు ఈ వేలం పాటలో పాల్గొనే వ్యక్తులు గ్రామ పంచాయతీకి ఎలాంటి బకాయిలు ఉండకూడదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దీప్తి, వార్డు సభ్యులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కె.వి.పల్లిలో పోలీసుల కవాతు



కె.వి.పల్లి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, రాయచోటి డి.ఎస్.పి.మహబూబ్ బాషా ఆదేశాల మేరకు కేంద్ర బలగాలతో కలిసి కె.వి. పల్లి పోలీసులు గర్నిమిట్టలో కవాతు నిర్వహించారు. రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు తమ శాఖ సిద్ధంగా ఉందని, శాంతిభద్రతలకు విఘాతమునకు కలిగే ఎటువంటి చర్యలను ఉపేక్షించ బోమన్నారు. కె.వి.పల్లి మండలంలోని గర్నిమిట్ట, నూతన కాలువ, బోప్ప సముద్రం, గాలివారి పల్లి, దీనిమీద పల్లి, తిమ్మాపురం లో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలకడ సిఐ డి.శ్రీనివాసులు, ఎస్.ఐ ఎస్.కె రహీముల్లా, కె.వి పల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బెంగళూరు జీటీటీసీతో మిట్స్ అవగాహన ఒప్పందం



కురబలకోట, మేజర్‌న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) వారు గవర్న మెంట్ టూల్ రూమ్స్ అండ్ ట్రైనింగ్ సెంటర్ (జీటీటీసీ) బెంగళూరు వారితో అను బంధ ఒప్పందం కుదర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువ రాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ స్కిల్ బేస్డ్ ట్రైనింగ్, ఎడ్యుకేషన్, అసిస్ట్ ఇన్ ప్లేస్‌మెంట్,ఇండస్ట్రియల్ విజిట్, ఎక్స్‌పర్ట్ లెక్చర్ పరిధిలో సహకారంపై ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన అన్నారు. డాక్టర్ రమేష్ ఎన్,డిప్యూటీ జనరల్ మేనేజర్ - శిక్షణ, గవర్నమెంట్ టూల్ రూమ్స్ అండ్ ట్రైనింగ్ సెంటర్ (జీటీటీసీ), రాజాజీనగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్ లు ఒప్పందాలపై సంతకాలు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ ఒప్పంద కార్య క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,డాక్టర్ కమాల్ బాషా, ప్లేసెమెంట్ ఆఫీసర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు

# హెూంగార్డు మరియన్న మృతి నివాళులర్పించిన పోరుమామిళ్ల సిఐ చిరంజీవి



కలసపాడు:మేజర్‌న్యూస్ : కలసపాడుమండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామ పంచాయతీ హృదయ పేట గ్రామ నివాసియైన హెూంగార్డు సగిలి మరియన్న మృతి చెందిన విషయం తెలిసికొన్న పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి పూల మాలలతో ఘనంగా నివాళి అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు వీరి కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామని తెలిపారు.అనంతరం కలస పాడు యస్ ఐ. నాగమురళీ మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళి అర్పించారు. అయన తోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి..మృతదేహానికి పలువురు నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు కుటుంబ సభ్యుల ను పరామ ర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుం టామని పలువురు నాయకులు ప్రజా ప్రతినిధులు తెలిపారు . ఈ కార్య క్రమం లో పోలీస్ సిబ్బంది విచారణ గురువులు రెవరెండ్ ఫాథర్ కొత్తపల్లే మనోహర్ పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు మరియు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళకు తీవ్ర గాయాలు



మదనపల్లి మేజర్‌న్యూస్ :చింత చెట్టు పైనుంచి పడి ఓ మహిళ తీవ్రంగా గాయపడ్డ ఘటన కురబలకోట మండలంలో సోమవారం జరిగింది. మదన పల్లె జిల్లా ఆస్పత్రి ఔట్ పోస్ట్ పోలీసుల వివరాల మేరకు.. మండలం లోని చింతమాకుల పల్లి పంచాయతీ నార్లపల్లికి చెందిన లక్ష్మీదేవమ్మ (59)ఊరికి సమీపంలోని తన వ్యవసాయ పొలంలో చింత చెట్టు ఎక్కింది. కాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడింది. కుటుంబీకులు గమనించి వెంటనే బాధితురాలని చికితుల నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించి అక్కడి నుండి తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. కుటుంబీకులు ఆమెను తిరుపతి ఆస్పత్రికి తరలించారు.

# జాతీయ ఉత్తమ గురుదేవ అవార్డు అందుకున్న యువకుడు




కలసపాడు మేజర్‌న్యూస్: కలసపాడు మండలం మామిళ్ళ పల్లె గ్రామ స్తుడు “జాతీయస్థాయి ఉత్తమ గురుదేవోభవ అవార్డును అందుకున్న చేతిరాత నిపుణుడు మల్లేశ్వరరెడ్డి “:గుంటూరు లోని పెన్షనర్స్ భవన్ లో సోమవారం నిర్వహించిన అమరావతి జాతీయస్థాయి ఒలంపియాడ్ ఐదవ అవార్డుల ప్రధా నోత్సవ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఆల్ ఇండియా హ్యాండ్ రైటింగ్ ట్రైనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీ డైరెక్టర్ మల్లేశ్వర రెడ్డి జాతీయస్థాయి ఉత్తమ గురుదే వోభవ అవార్డ్ అందు కున్నారు. ప్రకృతి వనం ఫౌండర్ ఎం సి వి ప్రసాద్, రిటైర్డ్ డిజి ఏయస్ ఖాన్, గైనకాలజిస్ట్ డాక్టర్ షామా సుల్తానా, అమరావతి ఒలం పియాడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు లక్ష్మణరావు గార్ల చేతుల మీదుగా అవార్డును, మెమొంటోను అందు కున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మల్లేశ్వర రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ చేతిరాత నిపుణులు అవార్డు గ్రహీత మల్లేశ్వరరెడ్డి మాట్లాడుతూ అనేక ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు విద్యలో అందమైన చేతిరాతపై శిక్షణ ఇచ్చి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించేందుకు వారి ఉజ్వల భవిష్యత్ కు ఎంతో కృషి చేస్తు న్నామని తెలియజేస్తూ ఈయన జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చి పోటీ పరీక్షల్లో గెలుపొందేటట్లు కృషి చేస్తున్నట్లు తెలియ జేశారు.ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అనేకమంది విద్యా వేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.జాతీయస్థాయి చేతిరాత పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు విద్యావేత్తల మరియు హెూమ్ మినిస్టర్ చేతుల మీదుగా బహుమతులు,ప్రశంసాపత్రాలు ప్రైజ్ మనీలను, మెమొం టోలను అందజేశారు.

# జాతీయ క్రాస్‌మింటన్ ఛాంపియన్‌షిప్‌కు ఏపీ క్రీడాకారులు ఎంపిక

**- ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి మణిగె భాస్కర్ నాయుడు**



మదనపల్లె, మేజర్‌న్యూస్ :ఈ నెల 29వ తేది నుండి జరగనున్న జాతీయ క్రాస్‌మింటన్ ఛాంపియన్ షిప్‌కు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన క్రాస్‌మింటన్ క్రీడా కారులు ఎంపికయ్యారని ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి మణిగె భాస్కర్ నాయుడు తెలిపారు.సోమవారం అయన మాట్లాడుతూ మిని నేషనల్స్‌కు హషన్, హనీష్, ప్రణతి, సబ్ జూనియర్ నేషనల్స్ అరుణ్, జగదీష్, సీనియర్ నేషనల్స్ కు ఎం.శృతి,ఎం.భాస్కర్ నాయుడు,ఎం.ఆదిత్య నాయుడు తదితర క్రీడా కారులు ఎంపికయ్యారని ఆయన స్పష్టం చేశారు.ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోయి డాలో ఇండస్ వ్యాలీ స్కూల్ నందు జరగనున్న అంతర్జాతీయ క్రాస్‌మింటన్ ఛాంపియన్ షిప్‌లో ఈ నెల 31 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఆడేందుకు తాను ఆంధ్రప్రదేశ్ తరపున మదనపల్లె నుండి ఎంపికైనట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి మణిగె భాస్కర్ నాయుడు చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ క్రాస్‌మింటన్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను మదనపల్లి మాజీ మునిసిపల్ చైర్మన్ డాక్టర్ రవి కుమార్,శ్రీవేద స్కూల్ లక్ష్మి నారా యణలు శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందజేశారు.అలాగే మదనపల్లి పేరును,ఖ్యాతిని క్రీడల ద్వారా ప్రపంచానికి ఇనుముడింప చేయాలని ఆకాం క్షించారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ క్రాస్‌మింటన్ క్రీడాకారులు ప్రత్యేక ప్రతిభను కనబరిచి,పథకాలతో క్రీడాస్ఫూర్తిని చాటి చెప్పాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి మణిగె భాస్కర్ నాయుడు మాట్లాడుతూ ఈ జాతీయ అంతర్జాతీయ పోటీలలో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు సత్తా చాటి పతకాలు సాధిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.తాను కూడా పోటీలలో పాల్గొంటున్నట్లు వెల్లడించారు.

# కాలిన గాయాలతో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



రామాపురం, మేజర్‌న్యూస్: మండలం లోని బండపల్లి పంచాయతీ ఐరస్ హెూటల్లో యజమాని వాహనానికి డ్రైవర్ గాను సర్వర్ గాను పనిచేస్తున్న గుర్రం కొండ మౌలాలి(32) అనే వ్యక్తి ఈనెల 17 తేదీన ఒంటిపై పెట్రోల్ పోసుకొని కడప రిమ్స్ లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై వి ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దమండెం మండలం టౌన్ కు చెందిన గుర్రంకొండ మౌలాలి గత పది సంవత్సరాల క్రితం చిన్నమండెం మండలం టౌన్ కు చెందిన వహీదాతో వివాహం జరిగింది. వారు ఇరువురికి ఇంతవరకు పిల్లలు కలగలేదు. భార్యాభర్తలు ఇరువురు కలసి ముస్లింల సంప్రదాయం ప్రకారం గా 40 రోజుల క్రితం విడాకులు తీసుకున్నారు. తన తల్లి రెండు సంవత్సరాల క్రితం కువైట్ కు వెళ్ళింది. తన తల్లితో నాకు కొత్త ఇల్లు కొనివ్వు నేను నా భార్యను కాపురానికి పిల్లంపుకుంట అని తన తల్లికి ఫోన్ చేసి చెప్పేవాడని అయితే తన తల్లి తను వద్ద అంత డబ్బు లేదని కుమారుడితో ఫోన్లో చెప్పినట్టు పోలీసులు తెలిపారు. తన తల్లి ఇండ్లు కొనివ్వమంటే తన వద్ద సోమత లేదని చెప్పడం మరియు భార్య కాపురానికి రాకపోవడం తో తను మనుస్తాపం చెంది ఈనెల 17 తేదీన ఐరస్ హెూటల్ వద్ద పెట్రోల్ ఒంటిపై పోసుకొని నిప్పు ఆట్టించుకున్నాడు వెంటనే పోత్తుకూరు పల్లె కు చెందిన బసిరెడ్డి మరికొందరు కలసి మంటను ఆర్పి తీవ్ర గాయాలతో ఉన్న మౌలాలిని చికిత్స కోసం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. రిమ్స్ లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై వి ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# టెంపో ఢీకొని అన్నదమ్ములకు తీవ్ర గాయాలు





మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం లోని కురబలకోట మండలం, కంటేవారిపల్లి వద్ద బైకులో వస్తున్న అన్న దమ్ములను టెంపో వేగంగా వచ్చి ఢీకొంది.. సోమవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో పిటీయం మండలం రాపూరి వాండ్లపల్లి పంచాయతి, ఉప్పరివాండ్లపల్లి చెందిన ఇమ్మానియెల్ (37), తమ్ముడు రాజు (34) లు తీవ్రంగా గాయపట్టారు. సొంత పనిమీద బైకులో మదనపల్లి మండలంలోని సిటీయం కు వచ్చి పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళు తుండగా ప్రమాదం జరిగింది. గాయపడ్డ క్షతగాత్రులను 108లో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు ఇద్దరికీ మెరుగైన వైద్యం అందించి, వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వెంటనే తిరుపతి రుయాకు వెళ్లాలని సూచించారు. కుటుంబీకులు వారిని తిరుపతికి తరలించారు. ఘటనపై ముదివేటి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు..

# గ్రామీణ ప్రాంత యువకులకు ఫోటోగ్రఫీపై శిక్షణ

రాయచోటి, మేజర్‌న్యూస్ :కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ, గర్ల్స్ ఐటిఐ కాలేజ్ ప్రక్కన, తిరుపతి రోడ్డు, కడపవారి ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సెల్ ఫోన్ రిపేర్ మరియు సర్వీసింగ్, రిఫ్రిజిరేటర్ రిపేర్ మరియు సర్వీసింగ్, ఏసీ రిపేరు మరియు సర్వీసింగ్ లపై గ్రామీణ యువకులకు ఏప్రిల్ 22 నుంచి 30 రోజులపాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయస్సు కల గ్రామీణ నిరుద్యోగ యువకులు పై శిక్షణా కార్యక్రమాలకు అర్హులు. దూర ప్రాంతాల నుంచి వచ్చు వారికి ఉచిత వసతి మరియు భోజన సౌకర్యాలను కల్పించబడును. గ్రామీణ ప్రాంతాలలోని అర్హులైన నిరుద్యోగ యువకులు ఈ ఉచిత శిక్షణ తరగతుల కొరకు తమ యొక్క ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డులతో కడప లో ఉన్న కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థకు వెళ్లి రిజిస్టర్ చేసుకోవచ్చు. అభ్యర్థులు తమ వివరాలను cbrsetikadapa@gmail.com అను ఇమెయిల్ ఐడికిపంపి రిజిస్టర్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 9440905478, 9985606866, 9440933028 నంబర్ల కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు.